WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 54
మంగళవారం
29.10. 2024

## మోమోస్ తిని మహిళ మృతి



- 50 మందికి అస్వస్థత
- బంజారాహిల్స్‌లో ఘటన

03

## ముత్తారం కేజీబీవీలో 53 మంది అస్వస్థత

04

విద్యార్థులకు మెరుగైన చికిత్స: మంత్రి శ్రీధర్‌బాబు
పెద్దపల్లి దవాఖానలో విద్యార్థులకు పరామర్శ

## రెవెన్యూ శాఖలో 70 మంది బదిలీ

04

- 24 మంది స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు
- 46 మంది డిప్యూటీ కలెక్టర్లు
- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది



### విదేశీయులు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారు

- బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు ఉవిళ్లూరుతున్నాయి
- పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి
- గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ

2 లో..

ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు.



# సీఎం సెక్యూరిటీలో కీలక మార్పు

### కొత్తగా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల నియామకం

- బెటాలియన్ పోలీస్ సిబ్బంది తొలగింపు
- భద్రతా మార్పులు చేసిన పోలీసులు
- స్పెషల్ పోలీసుల ఆందోళనల నేపథ్యంలో కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్28 : తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న

మిగతా 2 లో

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

03



## 10మంది బెటాలియన్ పోలీసులు డిస్మిస్

04

- ఉద్యోగం నుంచి తొలగిస్తూ అదనపు డీజీ ఆదేశాలు
- ఆందోళనలతో డిపార్ట్మెంట్ పరువు తీశారని చర్యలు




## 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

### 2026లో అంతరిక్షానికి మనిషిని..



న్యూఢిల్లీ, అక్టోబర్ 28 : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మనిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా..

మిగతా 2 లో



## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు.. నియామకాలు లేవు
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై మాజీ మంత్రి హరీష్ రావు

03

## మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

- వారి వివరాలు వెంటనే ప్రకటించండి
- తప్పు చేసినా ఇంకా బుకాయింపా
- కేటీఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

03





## కాళేశ్వరం డీపీఆర్‌కు కేసీఆర్ ఆమోదం

విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి

04


## ఈ యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్



02

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






# టాటా-ఎయిర్ బస్ ప్రారంభించిన ప్రధాని మోదీ

● సెయిన్ ప్రధానితో రోడ్ షో ● లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్, అక్టోబర్ 28 :** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్ లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. సోమవారం ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

# ఐరన్ ఛాలెంజ్ విజయవంతం



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య.. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఐరన్‌మ్యాన్ 70.3 ఛాలెంజ్‌లో ట్రయథ్లాన్ ఉంటుంది. గోవాలో ఈ కాంపిటీషన్ జరిగింది. దీంట్లో 1.9 కిలోమీటర్ల ఈత, 90 కిలోమీటర్ల సైక్లింగ్, 21.1 కిలోమీటర్ల పరుగు ఉంటుంది. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్‌లో పాల్గొన్న వాళ్లు మొత్తం 113 కిలోమీటర్లు అంటే 70.3 మైళ్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ట్రయథ్లాన్ ఛాలెంజ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన తొలి పార్లమెంటేరియన్‌గా తేజస్వి సూర్య రికార్డు సృష్టించారు. ఎంపీ తేజస్వి ఫీట్ పట్ల ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. ఐరన్‌మ్యాన్ ఛాలెంజ్ చేపట్టేందుకు ఫిట్ ఇండియా ఉద్యమమే ప్రేరణగా నిలిచిందన్నారు. ఎంపీ తేజస్వి అద్భుతమైన ఫీట్‌ను అందుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. తేజస్వి అనేక మంది యువతకు ఫిట్‌నెస్‌లో ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఫిట్‌నెస్ కోసం నాలుగు నెలల నుంచి తీవ్రంగా శిక్షణ తీసుకున్నట్లు ఎంపీ సూర్య తెలిపారు.

# ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి

## ఉగ్రవాది హతం



**శ్రీనగర్, అక్టోబర్ 28 :** జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది


**వదోధర, అక్టోబర్ 28 :** గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాఠీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది



భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు.

# 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మనిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది.



మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.





# ఈ యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** బెడ్రూం కార్యకలాపాలు ఇటీవల సోషల్ మీడియాకెక్కి పరువును గంగపాలు చేస్తున్నాయి. ఈ ప్రైవేటు కార్యం రహస్య కెమెరాలకు చిక్కడంతో బోల్డన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో మధురంగా ఉండాల్సిన ఏకాంత క్షణాలు చేదు గుళికలుగా మారిపోతున్నాయి. అయితే, ఇకపై ఎలాంటి బెరుకు లేకుండా, తమను ఫొటోలు, వీడియోలు తీస్తారన్న భయం లేకుండా నిశ్చింతగా ఆ మధుర క్షణాలను ఆస్వాదించవచ్చు. ఇందుకోసం జర్మన్ సెక్సువల్ హెల్త్ బ్రాండ్ 'బిల్లీ బాయ్' సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. కమ్‌డోమ్"గా పిలిచే ఈ యాప్ 'డిజిటల్ కండోమ్"గా వ్యవహరిస్తుంది. ఏకాంతంలో ఉన్నప్పుడు స్మార్ట్‌ఫోన్లలోని కెమెరాలు, మైక్రోఫోన్లు పనిచేయకుండా ఈ యాప్ అడ్డుకుంటుంది. ఇకపై ఏకాంతంలో మనకు తెలియకుండా ఆ సీన్లను వీడియోలు, ఫొటోలు తీయడం, ఆడియోను రికార్డు చేయడం జరగదని బిల్లీబాయ్ పేర్కొంది. ఈ యాప్‌ను 30 దేశాల్లో విడుదల చేశారు. ఇది బ్లూటూత్ సాంకేతికతతో సమీపంలోని స్మార్ట్‌ఫోన్లను నిర్వీర్యం చేసి ఏకాంతాన్ని ఆహ్లాదంగా మారుస్తుంది. ఎవరైనా వీడియోలు, ఫొటోలు తీయాలనుకున్నా కమ్‌డోమ్ యాప్ వెంటనే రియాక్ట్ అవుతుంది. అలారం మోగి యూజర్లను అప్రమత్తం చేస్తుంది.

# 400కుపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

## అప్రమత్తమైన జాతీయ దర్యాప్తు సంస్థ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. 'విమానంలో బాంబు పెట్టాం' అని



దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

# సీఎం సెక్యూరిటీలో కీలక మార్పు

మొదటి పేజీ తరువాయి

సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం సస్పెండ్ చేశారు. ఆదివారం ఏకంగా 10 మందిని శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే సీఎం నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.



- అశాంతి సృష్టించేందుకు కొందరి యత్నం
- పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్

# నగరంలో నెల రోజుల పాటు ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఎన్‌ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయ మాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసాకార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు

చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

## ఆ పదిమందిని వెంటనే సర్వీసులోకి తీసుకోండి

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** పది మంది పోలీసులను సర్వీస్ నుంచి తొలగించడంపై సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగించడం హేయమైన చర్య అని విమర్శించారు. తాను పోలీసు కుటుంబం నుంచి వచ్చానని, పోలీసుల కష్టాలు తనకు తెలుసని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారని ÷రైయ్యారు. అధికారం లేకుంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఇంకో మాటనా అని ప్రశ్నించారు. పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని, వారి ఆవేదన ఎందుకు అర్థం చేసుకోవడం లేదని నిలదీశారు. భేషజాలు పక్కన పెట్టి టీజీఎస్పీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించు కోవాలని చెప్పారు. సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేను పోలీసు కుటుంబం నుండి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెల్సు. ఇంట్లో భార్య, బిడ్డలు పడే బాధ నాకు తెలుసు.. అంటూ ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గగుప్పించారు. 10 మందిని ఉద్యోగం నుండి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించుకొని, సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

# రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

- బామ్మర్ది తప్పు చేస్తే వెనకేసుకు వస్తారా
- జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారంపై కెటిఆర్ సమాధానం ఇవ్వాలి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్28 :** రాజ్ పాకాల పామ్ హౌస్‌లో డ్రగ్స్ వాడినట్లు పెద్ద అభియోగం ఉందని.. కేటీఆర్ దానికి సమాధానం చెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బామ్మర్ది తప్పు చేస్తే పోలీసులకు సహకరించకుండా కెటిఆర్ ఎదురుదాడి చేస్తున్నాడని మండిపడ్డారు. జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంపై సమాధానం చెప్పాలని అన్నారు. తాజాగా ఈ అంశంపై స్పందించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బామ్మర్ది తప్పుచెస్తే కేటీఆర్ వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయొద్దని.. బామ్మర్ది తప్పును వెనుకేసుకొస్తే కేటీఆర్ రాజకీయంగా సమాధి కాక తప్పదని అన్నారు. తప్పు చేయక పోతే హోస్ట్ రాజ్ పాకాల ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. జన్వాడ పామ్ హౌస్ లో స్టింగ్ ఆపరేషన్ జరగలేదని.. కేవలం పిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారని స్పష్టం చేశారు. రాజ్ పాకాల గతంలో జూబ్లీ హిల్స్ లో హై లైఫ్ పబ్ ను నడిపాడని..ఆ పబ్ లో రాజ్ పాకాల డ్రగ్స్ నడిపాడని అందరికీ తెలుసని అన్నారు. ఓనర్ రాజ్ పాకాల లేకుండా ఇంట్లో దావత్ చేస్తారా అని ప్రశ్నించారు. రాజ్ పాకాల క్లోజ్ ఫ్రెండ్ విజయ్ మద్దూరి డ్రగ్స్ తీసుకొని అడ్డంగా దొరికిపోయాడని అన్నారు. రాజ్ పాకాల పోలీసుల ఎదుట జరిగిన విషయం చెప్పకపోతే అందరూ డ్రగ్స్ వాడినట్లు ప్రజలు భావిస్తారని అన్నారు. రాజ్ పాకాల 111 జీవోలో ఇల్లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు లిక్కర్ కు పర్మిషన్ తీసుకోవాలని తెలియదా అని ప్రశ్నించారు. గృహ ప్రవేశం చేసి దావతలు చేసుకోవడం తెలంగాణలో కొత్తేమికాదని.. తెలంగాణలో రూల్ ఆఫ్ లా వచ్చింది కాబట్టి ఇప్పుడు ఇవన్నీ బయట పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ మద్యం,డ్రగ్స్ ఏరులై పారిందని అన్నారు. 16 విదేశీ మద్యం బాటిళ్లతో రాజ్ పాకాల అడ్డంగా దొరికి పోయారని.. 6.5 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పరిమిషన్ తీసుకోవాలని కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ కు సెర్చ్ చేయడానికి వారెంట్ అవసరం లేదని చట్టం చెప్తుందని.. అది తెలియక కేటీఆర్ నవ్వుల పాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జడ్జిలతో జరిగే విచారణలో కాళేశ్వరం స్కామ్,ఫోన్ ట్యాపింగ్,భూదాన్ స్కామ్ లు బయటకు వస్తాయని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయని గుర్తించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు ప్రతిపక్ష నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీ ప్రభుత్వం గతంలో చేసినట్లుగా ఫామ్‌హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ చేయలేదు. జూబ్లీహిల్స్ హై లైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చేప్పే సన్‌బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో జరిగిన పార్టీకి సంబధించి రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలి. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు.. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అన్నారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

- వారి వివరాలు వెంటనే ప్రకటించండి
- తప్పు చేసినా ఇంకా బుకాయింపా
- కేటీఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు



**హైదరాబాద్,అక్టోబర్ 28 :** మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.

## రాజ్ పాకాలకు రెండ్రోజుల

# సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



**హైదరాబాద్, అక్టోబర్ 28 :** జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.


## వేణుస్వామిపై చర్యలు తీసుకోండి

మహిళాకమిషన్‌కు హైకోర్టు ఆదేశాలు.. ● స్టే ఎత్తివేస్తూ ఉత్తర్వులు

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** అక్కినేని-నాగచైతన్య శోభిత ధూళిపాళ్ల వైవాహిక జీవితం సక్రమంగా సాగదంటూ జాతకం చెప్పిన వేణుస్వామి చిక్కుల్లో పడ్డారు. నాగచైతన్య- శోభిత నిశ్చితార్థం చేసుకున్న రోజునే రంగంలోకి దిగిన వేణుస్వామి మూడేళ్లలో వీరిద్దరూ విడిపోతారని జోస్యం చెప్పారు. మరో మహిళ ప్రమేయం కారణంగా 2027లో ఈ జంట విడిపోతారని అంచనా వేసి వివాదానికి తెరలేపారు. ఈ మేరకు వీరిద్దరి జాతకాలను వేణుస్వామి విశ్లేషణ చేసిన వీడియో బాగా వైరల్ అయ్యింది. దీనిపై తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసి యేషన్ ఆధ్వర్యంలో కొంతమంది జర్నలిస్టులు.. మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది తెలిసిందే. అయితే కమిషన్‌కు ఆ అధికారం లేదంటూ వేణు స్వామి స్టే తెచ్చుకున్నారు. అయితే సోమవారం ఆ స్టే ఎత్తివేస్తూ మహిళా కమిషన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. వారం రోజుల్లో వేణుస్వామిపై తదుపరి చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌కు హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో వేణు స్వామిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. గత ఆగస్టులో తెలుగు ఫిల్మ్ జర్న లిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో.. కొంతమంది జర్నలిస్టులు.. మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు. వేణుస్వామిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన తెలంగాణ మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద.. వేణుస్వామిపై, సదరు వీడియోలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానెళ్లపై విచారణ చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ వేణు స్వామికి నోటీసులు జారీ చేసింది. తాజాగా తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో మహిళా కమిషన్ ఎలాంటి నిర్ణయం తీసుకోనుందో తెలియాల్సి ఉంది.

## పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం : కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్ 28 :** రాష్ట్రంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయిస్తారా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. వాటిని కొనాలని అధికారులకు ఆదేశాలు అందలేదని విమర్శించారు. ప్రభుత్వానికి రైతుల గోస పట్టడం లేదని మండిపడ్డారు. రాజకీయాలపై పెట్టిన దృష్టి ధాన్యం కొనుగోళ్లపై ఎందుకు పెట్టరని, రైతులంటే ఎందుకంత అలుసని నిలదీశారు. మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? అని ప్రశ్నించారు. రాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని హితవుపలికారు. దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయవద్దని ఎక్స్ వేదికగా కోరారు. 'దసరాకే కాదు.. దీపావళికి కూడా రైతులను దివాళా తీయ-ఌస్తారా?కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం మూలుగుతున్నా.. ధాన్యం కొనాలని అధికారులకు ఆదేశాలు అందవాయే.. ప్రభుత్వానికి రైతుల గోస పట్టదాయే!! ÷ాజకీయాలపై పెట్టిన దృష్టి? ధాన్యం కొనుగోలుపై ఎందుకు పెట్టరు? రైతులంటే ఎందుకంత అలుసు? మీ గారడీ హామీలను రైతులు విశ్వసించి మోసపోతున్నందుకా? అర్థించడం తప్ప అక్రోషించడం తెలియని అమాయకులైనందుకా? ÷ాజకీయాల్లో రాక్షసక్రీడలను మానేసి.. రైతులను ఆదుకోవడంపై దృష్టి కేంద్రీకరించండి..దయచేసి రైతుల విషయంలో రాజకీయాలు చేయకండి..' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.



# తెలంగాణలో రాజకీయ కలకలం

## ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు

## జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్తాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటలయుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. కొత్తగా ఇల్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# ఢిల్లీలో వాయు కాలుష్యం

## దీపావళికి ముందే దిగజారుతున్న పరిస్థితి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రమవుతోంది. దీపావళి పండుగకు ముందే వాయు నాణ్యత దారుణంగా పడిపోయింది. పొరుగు రాష్ట్రాల్లో వ్యర్థాలను తగుల బెడుతుండడంతో ఢిల్లీలో కాలుష్యం పెరిగింది. దీనికి తోడు పొగమంచు కూడా రాజధాని ప్రాంతాన్ని ఆవహించింది. దీంతో నగరంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ అధ్వానస్థితికి చేరినట్లు కాలుష్య నియంత్రణ మండలి పేర్కొంది. సోమవారం ఉదయం ఢిల్లీలో ఏక్యూఐ 328 వద్ద నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ముఖ్యంగా ఆనంద్ విహార్ ప్రాంతంలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఏక్యూఐ 357 గా నమోదైనట్లు పేర్కొంది. ఇక అక్షర్‌ధామ ఆలయం వద్ద 357గా గాలి నాణ్యత నమోదైనట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ తెలిపింది. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నట్లు వెల్లడించింది. గాలి నాణ్యత క్షీణించడంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్న విషయం తెలిసిందే.

# ముత్తారం కేజీబీవీలో 53 మంది అస్వస్థత



**మంథని, అక్టోబర్28:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 53 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం రాత్రి ముత్తారం కస్తూర్బా విద్యార్థినులు తీవ్రమైన దగ్గు రావడంతో హుటాహుటిన ఉపాధ్యాయులు మండల వైద్య సిబ్బంది పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గడ్డి మందు పీల్చడంతో విద్యార్థినులు తీవ్రమైన దగ్గు, తలనొప్పితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. గడ్డి మందు పీల్చడం వల్లే బాలికలకు ఇలా అయ్యిందని కేజీబీవీ నిర్వాహకులు అంటున్నారు. అయితే గడ్డి మందు చల్లాక పిల్లలతో ఆ గడ్డిని పీకించారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బాలికలు అనారోగ్యానికి గురవ్వడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన చెందవద్దని, విద్యార్థులకు వైద్య సిబ్బంది మెరుగైన చికిత్స అందిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం మంత్రి విద్యార్థులను మంత్రి పరామర్శించారు. విద్యార్థులు ఆరోగ్యంగానే ఉన్నారని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వైద్య సిబ్బంది వారికి మె-రుగైన చికిత్స అందిస్తున్నారని, కొంతమంది విద్యార్థులు ఇంటికి వెళ్లిపోయారని మంత్రి చెప్పారు. చికిత్స పొందుతున్న విద్యార్థులు కూడా కోల్కొని తల్లిదండ్రులు ఇంటికి తీసుకుపోతారని తెలిపారు. విద్యార్థులకు ఉన్నట్టుండి ఒక్కసారి ఇలా దగ్గు రావడంపై విచారణ చేస్తున్నామని, త్వరలోనే కస్తూర్బా పాఠశాలను అధికారులు ఉన్నతాధికారులకు సందర్శించి అన్ని విషయాలు తెలుపుతారన్నారు. మంత్రి వెంట కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా వైద్యాధికారి ప్రమోద్, ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్ల బాలాజీ, నాయకులు

# ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

- సచివాలయముట్టడికి యత్నం
- పలువురిని అరెస్ట్



**హైదరాబాద్, అక్టోబర్ 28 :** రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రో÷-డడెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రో÷-డడెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

# 10మంది బెటాలియన్ పోలీసులు డిస్మిస్

- ఉద్యోగం నుంచి తొలగిస్తూ అదనపు డీజీ ఆదేశాలు
- ఆందోళనలతో డిపార్ట్మెంట్ పరువు తీశారని చర్యలు

**హైదరాబాద్, అక్టోబర్ 28:** రాష్ట్రంలోని 3వ, 6వ, 12వ, 17వ బెటాలియన్లకు చెందిన 10 మంది పోలీసులను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ తెలంగాణ స్పెషల్ పోలీస్ అదనపు డీజీ సంజయ్ జైన్ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో చోటుచేసుకున్న నిరసనలు, ఆందోళ నలు, ధర్నాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపారు. ఈ ఆందోళనలకు 10 మంది బెటాలియన్ హెడ్ కానిస్టే బుల్, కానిస్టేబుల్ స్థాయి పోలీసులు కారణమని ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలో వారిని డిపార్ట్మెంట్ నుంచి డిస్మిస్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ మాన్యువల్, పోలీసు ఫోర్సెస్, పోలీసు యాక్ట్ మార్గ దర్శకాలకు విరుద్ధంగా, డిపార్ట్మెంట్ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రవర్తిస్తే శాఖాపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు ఉంటే బెటాలియన్ నిర్వహించే దర్బార్లో అధికారుల దృష్టికి తీసుకు రావాలని అదనపు డీజీ సంజయ్ జైన్ సూచించారు. సర్వీసు నుండి తొలగించిన వారిలో ఇబ్రహీంపట్నం బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ రవి కుమార్, భద్రాచలం కొత్తగూడెంకు చెందిన కే భూషణ్‌రావు, అన్నేపర్తి బెటాలియన్‌లో పనిచేస్తున్న వీ రామకృష్ణ, ఎస్‌కే షఫీ, సిరిసిల్ల బెటాలియన్‌కు చెందిన ఏఆర్ ఎస్సై టీ సాయిరాం, పీసీలు కే లక్ష్మీనారాయణ, ఎస్ కరుణాకర్ రెడ్డి, టీ వంశీ, బందెల అశోక్, ఆర్ శ్రీనివాస్‌ను సర్వీస్ నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# కాళేశ్వరం డీపీఆర్‌కు కేసీఆర్ ఆమోదం

## విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వెల్లడి

**హైదరాబాద్, అక్టోబర్ 28:** కాళేశ్వరం డీపీఆర్‌ను అప్పటి సీఎం కేసీఆర్ ఆమోదించినట్లు విచారణ సందర్భంగా విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంకటేశ్వర్లు కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అంశాలపై విచారణ సాగింది. ఇందుకు సంబంధించిన దస్త్రాలను కమిషన్‌కు అందించారు. కాళేశ్వరం డిజైన్లను ÷నైల్ చేయమని కేసీఆర్ చెప్పినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. మినిట్స్‌కు సంబంధించిన దస్త్రాలు, మూడు బ్యారేజీల వివరాలను సమర్పించారు. మేడిగడ్డ కుంగుబాటుకు నిర్వహణ లోపమే కారణమా? మూడు బ్యారేజీల్లో నీరు నింపాలని ఎవరు ఆదేశించారని కమిషన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. దీనికి అప్పటి ప్రభుత్వాధినేత ఆదేశించారని వెంకటేశ్వర్లు బదులిచ్చినట్లు సమాచారం.

# రెవెన్యూ శాఖలో 70 మంది బదిలీ

- 24 మంది స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్లు
- 46 మంది డిప్యూటీ కలెక్టర్లు
- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు




**హైదరాబాద్, అక్టోబర్ 28 :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

# మోమోస్ తిని మహిళ మృతి

## మరో 50మందికి అస్వస్థత

**హైదరాబాద్ :** మోమోస్ తిని మహిళ మృతిచెందగా.. సుమారు 50మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన బంజారాహిల్స్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన వారు వివిధ ఆస్పత్రు ల్లో చికిత్స పొందుతున్నారు. పోలీసులకు బాధితులు ఫిర్యా దు చేశారు. బాధితుల కథ నం ప్రకారం.. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరీ శంకర్ కాలనీలో శుక్రవారం జరిగిన సంతలో మోమోస్ విక్రయించారు. సింగాడకుంట బస్తీకి చెందిన రేష్మ బేగం(31)తో పాటు ఆమె పిల్లలు, ఆయా బస్తీల్లో ని సుమారు 50 మంది వీటి ని తిన్నారు. వీరందరికీ శని వారం నుంచి వాంతులు, విరేచనాలు ప్రారంభమయ్యా యి. దీంతో బంజారాహిల్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు ఆస్పత్రుల్లో చేరారు. వీరిలో కొందరి పరిస్థితి విష మంగా ఉంది. మోమోస్ తి న్నవారిలో దాదాపు 10 మం ది మైనర్లు ఉన్నారు. రేష్మ బేగం ఆరోగ్య పరిస్థితి విష మించడంతో నిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆమె మృ తి చెందారు. ఈ సంఘట నపై ఇప్పటికే బాధితులు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో మోమోస్ విక్రయించిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుల కుటుం బ సభ్యులు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్నారు. మోమో స్‌తో పాటు ఇచ్చే మయో నైజ్, మిర్చి చట్నీ కలుషితమై ఉండొచ్చని పోలీసులు భావి స్తున్నారు.

# సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# భువనగిరిలో రిమాండ్ ఖైదీ పరార్ ?

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 28 : భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసులో మహ్మద్ ఖాజా ఖాన్ అనే వ్యక్తిని జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. 22వ తేదీన మెడికల్ చెక్ అప్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారయ్యాడు. పరారైన ఖైదీ విషయం బయటకి రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్తపడ్డట్లు సమాచారం. అనంతరం ఖైదీని పట్టుకొని సబ్ జైలుకు తరలించారు.



## జగిత్యాల అదనపు కలెక్టర్ గా బిఎస్ లత



వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా బి.ఎస్ లతను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 70 మంది రెవెన్యూ అధికారుల బదిలీలు కాగా అందులో 24 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, 46 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదా కలిగి జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు ను సూర్యాపేట అదనపు కలెక్టర్ బదిలీ చేసిన ప్రభుత్వం అక్కడ పని చేస్తున్న అదనపు కలెక్టర్ బి.ఎస్ లతను జగిత్యాల కు బదిలీ చేశారు. బి.ఎస్ లత గతంలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేశారు.

## రాష్ట్రంలో రెవెన్యూ అధికారుల బదిలీలు

- వనపర్తి అదనపు కలెక్టర్ సహా పలువురికి కొత్త నియామకాలు

వారధి న్యూస్,వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాలలో పలువురు రెవెన్యూ ఉద్యోగులు, అదనపు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓలను బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఉన్న యం. నగేష్‌ను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్‌గా బదిలీ చేయగా, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లును వనపర్తి జిల్లాకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. ఆర్డీఓ పద్మావతిని నారాయణపేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, నారాయణపేట ఆర్డీఓ మధు. మోహన్‌ను వనపర్తి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్.డి.సి)గా బదిలీ చేశారు. వనపర్తి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సి. హెచ్ వెంకటేశ్వర్లును భూపాలపల్లి కి బదిలీ చేయగా, నల్గొండ ఎస్.డి.సి దరూరు సుబ్రమణ్యంను వనపర్తి ఆర్డీఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్‌గా యం. నగేష్ 2024 ఫిబ్రవరి 17న బాధ్యతలు స్వీకరించి, పార్లమెంట్ ఎన్నికల విధులు మరియు రెవెన్యూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.

## ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన

- డిఇఓ గోవిందరాజులు



వారిది న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో: ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ఈనెల 29వ, 30వ తేదీన మంగళవారం, బుధవారం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ బీఈడీ కలిగి డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధన ఉపాధ్యాయుల 1:3 నిష్పత్తి ప్రాతిపదికన ఎంపికైన అభ్యర్థుల వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా అను వెబ్సైట్ https://deonagarkurnool.weebly.com/ ఉంచడం జరిగిందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 29వ, 30వ తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు. రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.

## సమగ్ర బిసి కులగణన అంశంపై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర బిసి కులగణన, చట్ట సభలలో బీసీ రిజర్వేషన్లు అనే అంశం పైన నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని బీసీ కులాల ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం ఎం గౌడ్ తెలిపారు. ప్రియమైన బిసి కులాల బంధువులారా. తెలంగాణలో బిసి ముఖ్యమంత్రి లక్ష్య సాధన కోసం బిసి కులాల జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారం" కోసం ఏర్పాటుచేసిన బీసీ కులాల ఫెడరేషన్ ఏర్పాటు అయ్యిందన్నారు. అన్ని బీసీ సంఘాలు, బీసీ విద్యార్థి సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాలు , బీసీ మేధావులు, కవులు, కళాకారులు అన్ని సామాజిక ప్రజా సంఘాలు జిల్లాలో జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశానికి పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



## పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రి జూపల్లి

- హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు

వారధి న్యూస్, కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల అభి వృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.14 లక్షల 75 వేల నిధులు మంజూరు చేయడం హర్షించ దగ్గ విషయమని పాఠశాల చైర్ పర్సన్ సంధ్యారాణి, జిహెచ్ఎం శోభారాణి పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే నిధుల నుండి పాఠశాలలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు , పెయింటింగ్ , టాయిలెట్స్ , ఎలక్ట్రిసిటీ ,కంపౌండ్ వాల్ తదితర పనులను నిర్వహించేందుకు నిధులు విడుదల చేసినందుకు పాఠశాల చైర్ పర్సన్ సంధ్యారాణి, జిహెచ్ఎం శోభారాణి ,ఉపాధ్యాయులు కృష్ణ ,అల్వాల్ అర్జున్ గౌడ్, నరేందర్ రెడ్డి, రామ్మూర్తి ,ప్రవీణ్ ,భాస్కర్ ,నారాయణ, శ్రీదేవి, సుధాకర్ సింగ్, పాఠశాల విద్యార్థులు ,మంత్రి జూపల్లికృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా డబుల్ బెడ్ రూం ఇండ్లు,సర్వే ల్యాండ్ రికార్డ్స్, పెన్షన్ లు మంజూరు,ఆగిపోయిన పెన్షన్ లు రెన్యువల్,విద్యా శాఖకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ సి. ఎం. ప్రజావాణి, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ సమీక్షిస్తూ పెండింగ్ వాటిని వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన లేఖలకు వెంటనే రిప్లై ఇవ్వాలని కోరారు. నవంబర్ మొదటి వారం లో నిర్వహించనున్న సాంఘిక,ఆర్థిక,సర్వే కు సంబంధించి 2000 మంది సిబ్బంది ఎన్యుమరేటర్ లు,సూపర్ వైజర్ లుగా అవసరం ఉంటుందని,ఇందుకు సంబంధించి అన్ని శాఖలు మండల స్థాయి వరకు సిబ్బంది వివరాలు వెంటనే అంద చేయాలని అన్నారు. సోమవారం జిల్లా నుండి 7 గురు మాస్టర్ ట్రైనర్ లు హైద్రాబాద్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 51 మందిని జిల్లా ట్రైనర్ లు,మండలం కు 3 గురు చొప్పున ఈ నెల 29 న శిక్షణ ఉంటుందని తెలిపారు. 150 గృహాలకు ఒక ఎన్యుమారేసన్ బ్లాక్ గా విభజించి ఒక్కొక్క బ్లాక్ కు ఎన్యుమరేటర్ ,10 బ్లాక్ లకు ఒక సూపర్ వైజర్ లను నియమించ నున్నట్లు తెలిపారు. ఎం.పి.డి. ఓ.లు,తహశీల్దార్ లు ,మండలం కు ప్రత్యేక అధికారులు గా ఉన్న జిల్లా అధికారులు పర్యవేక్షణా చేస్తారని అన్నారు. సర్వే ను 10 రోజుల్లో పూర్తి చేయ వలసి ఉంటుందని అన్నారు. సబ్ సెంటర్ ల నిర్మాణం కు,పంచాయతీ భవనం ల నిర్మాణం కు సంబంధించి భూ సమస్య ఉన్న గ్రామాల వివరాలు రెవెన్యూ అదనపు కలెక్టర్ లు అంద చేయాలని పంచాయతీ రాజ్ ఈ ఈ,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పై సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో. మౌలిక వసతులు,తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి డ్రయర్ లు, టార్పా లిన్ లు సరిపడా సరఫరా చేయాలని అన్నారు. ఈ సమావేశం లో డి.అర్.డి. ఓ నర్సింహులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కేజీబీవీల్లో ఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- డిఇఓ గోవిందరాజులు



వారిది న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో: నాగర్ కర్నూల్ జిల్లాలో కేజీబీవీల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎం, అకౌంటెంట్‌లుగా పని చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లాలో ఏఎన్ఎం-01, అకౌంటెంట్ -07 ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. నాగర్ కర్నూల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కోడేరు, పదరా, బిజినపల్లి, అమ్రాబాద్ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్లు పోస్టులు, వంగూరు కేజీబీవీలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్మీడియట్‌తో పాటు ఏఎన్ఎం శిక్షణ పొందిన సర్టిఫికేట్ ఉండాలన్నారు. అకౌంటెంట్ కోసం గ్రాడ్యుయేట్ కామార్స్, ఎంకమ్ సర్టిఫికెట్, బికమ్ కంప్యూటర్, బేసిక్ కంప్యూటర్ కలిగి కోర్సులు కలిగి ఉండాలన్నారు. నాగర్ కర్నూల్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నందు ఖాళీగా ఉన్న 1 అకౌంటెంట్ పోస్టుకు పురుష అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను ఈనెల 29వ తేదీ నుండి నవంబర్ 6వ తేదీ వరకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకుని సమర్పించాలని కోరారు.

# ప్రజావాణికి 80 ఫిర్యాదులు

- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం



వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో: ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయంలు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 80 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, దేవ సహాయం తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజావాణికి అధిక మొత్తంలో ధరణి సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కావున అధికారులు త్వరితగతిన ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ బీఎస్పీ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్

- నియామక పత్రాన్ని అందజేసిన రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్



వారధి న్యూస్, షాద్ నగర్: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) షాద్ నగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తుప్పరి కుమార్ నియమితులయ్యారు. ఫరూక్ నగర్ మండలంలోని వెల్ జర్ల గ్రామానికి చెందిన తుప్పరి కుమార్ ఈ పదవిలో నియమితులయ్యారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దొడ్డి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షుడు సొంటే శ్రీనివాస్, సీనియర్ నాయకులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తుప్పరి కుమార్ మాట్లాడుతూ.... పార్టీ క్షేత్రస్థాయి నాయకులను గౌరవిస్తూ పార్టీ ప్రతిష్ఠానికి కృషి చేస్తామన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి తన వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. కష్టపడే నాయకులకు పార్టీ గుర్తింపు ఉంటుందని, తన నియామకానికి కారకులైన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకం షాద్ నగర్ బహుజన్ సమాజ్ పార్టీకి కొత్త శక్తి చేకూర్చే అవకాశం కల్పించారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి నర్సింలు, మఋగూరు రాంప్రసాద్ గౌడ్, గాదెపాక మోజెస్, ఎర్ర రాధాకృష్ణ, కొండేటి మహేందర్, శివగల ఆంజనేయులు, నీరటి రాజు, కొండేటి శరత్ పాల్గొన్నారు.

## పుట్టినరోజున ప్రతీ వ్యక్తి ఒక మొక్క నాటాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లా కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో: ప్రతీ వ్యక్తి తనపుట్టిన రోజున ఖచ్చితంగా కొన్ని మొక్కలు నాటడం అలవాటుగా పెట్టుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కలెక్టర్ పుట్టిన రోజు సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా క్యాంపు కార్యాలయంలో సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపడాని కి వచ్చిన జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతి పుట్టిన రోజున కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. నాటిన మొక్కలు ఒక తీపి గుర్తుగా ఉండడమే కాకుండా మొక్కలు తిరిగి మనకు మంచి గాలిని, పళ్లను, పరిసరాలకు అందాన్ని ఇస్తాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడుతాయని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పుట్టినరోజు సందర్భంగా వేద పండితులు ఆయురారోగ్యంగా ఉండాలని, ఆశీర్వచనాలను అందజేశారు. అదనపు కలెక్టర్లు కె సీతారామారావు, దేవ సహాయం వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది, ప్రముఖులు తదితరులు కలెక్టర్ బాదావత్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



## బీసీలు రాజకీయంగా ఎదగాలి..

- జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ప్రతిఫలాలు దక్కించుకోవాలి
- బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సూర్య రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కుమార్ ముదిరాజ

వారధి న్యూస్ షాద్ నగర్ : రాష్ట్ర జనాభాలో అధిక శాతంగా ఉన్న బీసీలు రాజకీయాలలో రాణించాలని, రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు బిసి ముఖ్య నాయకులు ఆశించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీలు రాజకీయంగా ఎదగాలనే అంశం పట్ల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో పాటు బీసీ రాష్ట్ర అధ్యక్షులు సూర్య రావు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కుమార్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం బీసీలు ఎదగాలని, 2028 ఎన్నికల్లో బీసీ సీఎం కావాలని ఆశించారు. బీసీల ఓట్లతో ఏర్పాటు అవుతున్న ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలో బీసీ కుటుంబాలకు తగిన న్యాయం చేయలేకపోతున్నాయని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బీసీల పాత్ర అధికంగా ఉండాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణనపై కూడా వారు చర్చించారు. రానున్న ఎన్నికల్లో బీసీల మనుగడ స్పష్టంగా కనబరచాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొంతుల సురేష్ కూమర్, ఐ న్యూస్ చెక్కల శ్రీశైలం, టీజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వ
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# సమగ్ర కుటుంబ సర్వేకు సిద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వారధి న్యూస్, వనపర్తి: త్వరలో ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు, తహశీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు ప్రభుత్వ ఉత్తర్వులు (నం: 18) విడుదలయ్యాయని, త్వరలో పూర్తిస్థాయి విధి విధానాలు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి కుటుంబం, ఇల్లు సర్వేలో నమోదు అయ్యేలా ప్రణాళికలు రూపొందించు కోవాలని సూచించారు. 2011 సర్వే ప్రకారం ఉన్న ఎన్యుమరేషన్ బ్లాకుల ఆధారంగా మున్సిపాలిటీ, గ్రామ స్థాయిలో ఎన్యుమరేటర్లను ఎంపిక చేయాలని, అంగన్వాడి కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, వి. ఏ. ఓ లను ఎన్యుమరేటర్లుగా నియమించాలని సూచించారు. సూపర్వైజర్లుగా జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లు, ఎంపీడీఓలు తదితర సిబ్బందిని ఎంపిక చేస్తామని చెప్పారు. వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీలతో పాటు 228 రెవెన్యూ గ్రామాలు, 262 గ్రామ పంచాయతీల్లో ఈ సర్వే నిర్వహించనున్నారు. 2011 తర్వాత ఏర్పడిన కొత్త ఆవాస ప్రాంతాలను గుర్తించి ఎన్యుమరేషన్ బ్లాకులు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కుల గణన సర్వేను నిర్వహించాలి

- జిల్లా వ్యాప్తంగా 1721 బ్లాకులు ఏర్పాటు
- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్
- 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో: నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్,దేవ సహాయం, సంబంధిత శాఖ అధికారులతో సోమవారం కుల గణన చేపట్టేందుకు ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుల గణన ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే కులగణన ప్రారంభం అవుతుందని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, అధికారులు కుల గణనలో క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు, కుల గణన వేగవంతమయ్యేందుకు సిబ్బందికి సమర్థవంత శిక్షణా తరగతులను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కుల గణనకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలను క్షేత్రస్థాయి పర్యవేక్షకులుగా నియమించాలని అదనపు కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేకు సంబంధించి సిబ్బంది నియామకాన్ని పూర్తిచేయాలని, ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభించే దిశగా అధికారులు సమర్థవంతమైన ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు, కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్ లను నియమించాలని ఒక్కరికి 150 ఇల్లు కేటాయించాలని, క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా సేకరించే ప్రశ్నావళిని శిక్షణ తరగతుల్లో సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కుల గణన సర్వేకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తతో కులగణన ను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలోని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు బాధ్యతాయుతమైన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూముల పేరిట రాజకీయ దందా..!

- షాద్ నగర్ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు "ఎం.ఎస్ నటరాజన్" ఫైర్




వారధి న్యూస్, షాద్ నగర్: షాద్ నగర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో వివాదం రేగింది. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.ఎస్ నటరాజన్, మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో వారు కాంగ్రెస్ నాయకులపై విమర్శలు గుప్పించారు. అధికారుల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పూర్తయి, మంజూరు జరిగినా, ఇప్పుడు ఇందిరమ్మ కమిటీల పేరిట కాంగ్రెస్ నాయకులు మళ్ళీ దరఖాస్తులు చేయాలని లబ్ధిదారులను భయ పెడుతున్నారని ఆరోపించారు. ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఫోటోలను అడుగుతూ ఇబ్బందులు సృష్టిస్తున్నారని చెప్పారు. ఇందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందా లేదా అన్నదానిపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఆర్డీవో వెంకట మాధవరావు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.మహిళా సంఘాల సభ్యులు లేకుండా కమిటీలు ఏర్పాటు చేయడం మరియు గత ఎంపికలో లోపాలు ఉన్నట్లు గుర్తించడం వంటివి ఈ వివాదంలో ప్రధాన అంశాలుగా మారాయి. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు దందాలు నడుపుతున్నారని నటరాజన్ ఆరోపించారు. ఈ క్రమంలో నిరుపేదల ఇబ్బందులు తొలగించేందుకు అర్హుల జాబితాను అన్ని పార్టీల సమక్షంలో సమీక్షించాలని మున్సిపల్ చైర్మన్ నరేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు, కౌన్సిలర్లు యుగంధర్, రెటికల్ నందీశ్వర్, ప్రతాప్ రెడ్డి, ఆలోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, కానుగు అంతయ్య, కో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, గౌస్, నేతలు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), చీపిరి రవి యాదవ్, సుధీర్, సలీం, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, గుండు అశోక్, నవీన్, శీలం శ్రీకాంత్, చెరుకు శివ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు విపిఓ వ్యవస్థ కలిగి ఉండాలి

- నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయాలి
- పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఐపిఎస్



వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో గ్రామాలకు విపిఓ వ్యవస్థ కలిగి ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని ఏ రకంగా పరిష్కరించాలనే విషయంలో గ్రామ పోలీస్ అధికారులు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ కేసులలో నేర విచారణ మరింత సమర్థవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. కేసుల విషయంలో సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని అన్నారు. ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు .దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను, నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయాలని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్న వారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాల,రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను,కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా ఎ ్ క ్ డ ్ క ం దీ గా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలలో గుట్కా,ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా,పి.డి.ఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. న్యాయం వైపు పని చేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీస్ శాఖ పట్ల మరింత నమ్మకం,గౌరవం పెంపొందించేలా పని చేయాలన్నారు. వి.పి.ఓ లు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచేటట్లు వారికి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం విది నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు,డిఎస్పి లు రవీంద్ర కుమార్,రఘు చంధర్,ఉమా మహేశ్వర రావు, డి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,రఫీక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ఎస్.ఐ లు, డి.సి.ఆర్.బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలు, బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం



వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న నాలుగు డి.ఏ లను ( కరువు భత్యం) ఈ కుబీర్ లో నెలల తరబడి పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి.పి.యూ.ఎస్) రాష్ట్ర సహాధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్యలు డిమాండ్ చేశారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల పట్టణ మండల శాఖల ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జగిత్యాల అర్బన్ మండల తహసిల్దార్ రామ్మోహన్, రూరల్ డిప్యూటీ తాసిల్దార్ కార్తీక్ రెడ్డి ల ద్వారా వినతి పత్రాలు అందజేశారు. ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల కాకపోవడంతో అత్యవసరాలకు ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులు అందడం లేదని వాపోయారు. వెంటనే విడుదల చేయడంతో పాటు పిఆర్సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో తపస్ జగిత్యాల పట్టణ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజేందర్,రామకృష్ణ, రాజేశ్వర్, రమేష్,మహిపాల్ రెడ్డి,జి.వి. రామకృష్ణ, రాజశేఖర్ శర్మ,దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హాస్పిటల్ లో హెపటైటిస్ బి పేషెంట్ల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- సమాజ్వాది పార్టీ విజ్ఞప్తి

వారధి న్యూస్, వనపర్తి : వనపర్తి జిల్లా సమాజ్వాది పార్టీ అధ్యక్షుడు జానంపేట రాములు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గల ఏరియా హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్ నడుస్తున్నప్పటికీ, హెపటైటిస్ బి వ్యాధిగ్రస్తుల కోసం ట్రీట్మెంట్ అందుబాటులో లేదని, ఈ వ్యాధిగ్రస్తులు హైదరాబాదు లేదా మహబూబ్‌నగర్ హాస్పిటల్స్ కు వెళ్లి రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. దూరప్రాంతాలకు వెళ్లకుండా, వనపర్తి హాస్పిటల్ లోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ, కలెక్టర్ ని జానంపేట రాములు విజ్ఞప్తి చేశారు.



# నూతన సీఐ కృష్ణకు సన్మానం

- బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య

వారధి న్యూస్, వనపర్తి టౌన్ : బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, వనపర్తి జిల్లా నూతన సీఐ కృష్ణను వారి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, జిల్లాలో శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సమాఖ్య పూర్తిగా సహకరించే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాయకులు సునీల్ నాయక్, సంతోష్ నాయక్, భాస్కర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# ఘనంగా నిరుపేదల పక్షపాతి శంకరన్ జయంతి

వారధి న్యూస్, వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్సార్ శంకరం పార్కులో సోమవారం రాత్రి శంకరం స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో శంకరన్న జయంతి ఉత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు డాక్టర్ మురళీధర్, సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, ప్రజాకవి జనజ్వాల, ప్రజావాగ్వేయకరుడు రాజారాం ప్రకాష్, టీఆర్ఎస్ నేత ప్రేమాత్ రెడ్డి, గాయకుడు సత్తార్, పాలమూరు అధ్యయన వేదిక వనపర్తి నేత శాంతన్న, అడ్వకేట్ శశిభూషణ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. సభలో మాట్లాడిన వక్తలు శంకరన్న పేదల కోసం అనిర్వచనీయ సేవలు అందించాడని, ఆయన జీవితం నేటితరం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు స్ఫూర్తిగా నిలిచేలా ఉందని కొనియాడారు. శంకరన్న ఆశయాలను విద్యార్థులకు వివరించడం ద్వారా వారు భవిష్యత్తులో ఉత్తమ అధికారులు కావడానికి, రాజ్యాంగాన్ని గౌరవించడానికి అవసరమైన విలువలను అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, తెలుగు భాషా సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ రాఘవరెడ్డి, గంధం నాగరాజు, ఐ.నారాయణ పాల్గొన్నారు.



# అక్రమ డిప్యూటేషన్ల ను వెంటనే రద్దు చేయాలి.!

- పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల ఆందోళన.!

వారధి న్యూస్, షాద్ నగర్: ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట ప్రాథమికోన్నత పాఠశాల వద్ద, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళనలో వారు గత ఏడు సంవత్సరాలుగా పాఠశాలకు రాకుండా, అక్రమ డిప్యూటేషన్‌లో ఉండి, పేద విద్యార్థులకు విద్యనందించకుండా ఉన్న గణిత ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు డిప్యూటేషన్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఉపాధ్యాయుడు డీఈఓ ఆర్జెడీ కార్యాలయంలో ఉండి, లక్షల రూపాయల జీతం తీసుకుంటూ, పాఠశాలలో పనిచేసినట్లు చూపించటం ఎంతవరకు న్యాయం? అని ప్రశ్నించారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ మరియు షాద్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకాష్, రంగారెడ్డి జిల్లాలో ఉన్న అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




## మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారా..

మ్యూచువల్ ఫండ్స్‌ల్లో పెట్టుబడులు పెట్టాల ని మీరు యోచిస్తున్నట్టైతే.. అందుకు ఈ దీపావళియే సరైన సమయమని మెజారిటీ మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. పైగా కొన్ని రంగాలను పరిశీలించాలని కూడా సిఫార్సు చేస్తున్నారు. వాటిలో మధ్య-చిన్నశ్రేణి ఐటీ కంపెనీలు, దేశీయ ఫార్మా సంస్థలు, పాత ప్రైవేట్ రంగ బ్యాంకులు, ఎఫ్ఎంసీజీ, టైర్ల తయారీ సంస్థల స్టాక్స్ అనుకూలంగా ఉన్నట్టు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం మార్కెట్లు నష్టాల్లో నడుస్తున్నాయి. పలు దేశ, విదేశీ పరిణామాలు ట్రేడిరగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. దీంతో చిన్నచిన్న మొత్తాల్లో పెట్టుబడులకు దిగాలని కూడా ఎక్స్‌పర్ట్స్ సలహా ఇస్తున్నారు. ఇందుకోసం సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను ఎంచుకోవడం ఉత్తమమని అభిప్రాయపడుతున్నారు. వీక్లీ, మంత్లీ, త్రైమాసిక పద్ధతుల్లో పెట్టుబడులకు వీలుంటుందని, వెయ్యి రూపాయలతో కూడా మదుపును మొదలు పెట్టవచ్చంటున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో సిప్‌ల్లోకి నిధుల వరద మునుపెన్నడూ లేనివిధంగా రూ.24,509 కోట్లుగా ఉండటం గమనార్హం. మొత్తానికి ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పెట్టుబడులకు ఆకర్షణీయ రాబడులకు ఆస్కారం ఉందని పేర్కొంటున్నారు. అయితే మ్యూచు వల్ ఫండ్స్ పెట్టుబడులు స్టాక్ మార్కెట్ రిస్కులకు లోబడి ఉన్నందున నిపుణులను సంప్రదించి పెట్టుబడులకు దిగితే ఇంకా లాభించవచ్చు. అంతేగాక స్వల్పకాలిక పెట్టుబడుల కంటే దీర్ఘకాలిక పెట్టుబడులు కలిసొస్తాయన్న వాదనలూ ఉన్నాయి.

## మనీ భవిష్యత్ అంతా డిజిటల్‌మయమే..



భవిష్యత్‌లో డిజిటల్ మనీ లావాదేవీలే జరుగుతాయని, ఏ ఒక్కరూ దాని నుంచి తప్పించుకోలేరని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. జీ-30 వార్షిక అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ సీమాంతర చెల్లింపుల కోసం సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీల చెల్లింపులకు వసతులు కల్పిస్తూ బహుళ పక్ష సహకారం అవసరం అన్నారు. శనివారం రాత్రి వాషిం గ్టన్ డీసీలో జరిగిన సదస్సులో శక్తికాంత దాస్ మాట్లాడుతూ 'వివిధ రూపాల్లో తక్కువ ఖర్చుతో వేగంగా, ఇన్ స్టంటేనియస్‌గా సీ మాంతర నిధుల బదిలీకి సీబీడీటీకి అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ముందడుగు వేసేం దుకు అంతర్జాతీయ స్థాయిలో బహుళ పక్ష ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంది' అని అన్నారు. మనీ, చెల్లింపుల భవిష్యత్ పై జరిగిన ప్యానె ల్ చర్చాగోష్టిలో శక్తికాంత దాస్ పాల్గొన్నారు. ఈ చర్చాగోష్టిలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఆండ్రూ బ్కెలీ, బీఐఎస్ జనరల్ మేనేజర్ (బ్యాంక్ ఆఫ్ మెక్సికో మాజీ గవర్నర్) అగస్టింగ్ కార్ స్టెన్స్ పాల్గొన్నారు. సీబీడీసీ ప్రమోషన్‌లో, ప్రత్యేకించి డిజైనింగ్‌లో ప్రతి అంశంలోనూ బహుళ పక్ష సహకారం అవసరం అని పిలుపునిచ్చారు. 'వివిధ దేశాల మధ్య సురక్షితంగా, చౌకగా, శరవేగంగా మనీ ట్రాన్స్ ఫర్ చేయడానికి సీబీడీటీ మోడల్‌గా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. దాంతోపాటు ఇబ్బందులు పొంచి ఉన్నాయని తెలిపారు. క్యాపిటల్ రాకపోకల్లో అనిశ్చితికి దారి తీయవచ్చు నన్నారు. సీబీడీసీ చలామణిలో సమస్యల పరిష్కారానికి సాంకేతిక, వ్యవస్థీకృత పరిష్కార మార్గాలు అవసరం అని చెప్పారు.

## దేశానికే గర్వకారణంగా ఎస్‌బీఐ




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశంలోని ప్రతి భారతీయుడికి బ్యాంకింగ్ సౌకర్యాలను అందిస్తుంది. అయితే ప్రస్తుతం ఇది ఆఫ్రికాలో దేశానికి కీర్తిని తెస్తున్న విషయం మీకు తెలుసా. ఆఫ్రికన్ దేశాలకు సహాయం చేయడానికి.. వారి ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడానికి ఎస్బీఐ కృషి చేస్తోంది. భారతదేశం ఎగుమతి-దిగుమతులకు బ్యాంకింగ్ సౌకర్యాలను అందించే ఎగ్జిమ్ బ్యాంక్ కూడా ఈ పనిలో సహాయం చేస్తోంది. ఆఫ్రికన్ దేశాల్లో ఆర్థిక కొరతను అధిగమించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ కలిసి పనిచేస్తున్నాయి. రెండు బ్యాంకులు కలిసి, ఆఫ్రికన్ దేశాలలో వ్యాపారం చేయడానికి అవసరమైన నిధులను అందించడం ద్వారా.. అక్కడ వ్యాపారాలు బలోపేతం కావడానికి సహాయం చేయడం ద్వారా డిమాండ్ - కొరత మధ్య అంతరాన్ని తగ్గించాయి. ఎస్ బీఐ - ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ దక్షిణాఫ్రికా చీఫ్‌లు ఇటీవల ఆఫ్రికా దేశాల ఆర్థిక వ్యవస్థలకు మద్దతు ఇవ్వడానికి, బలోపేతం చేయడానికి రెండు బ్యాంకులు కలిసి ఎలా పని చేశాయనే సమాచారాన్ని పంచుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో భారతీయ పారిశ్రామికవేత్తల సదస్సు జరిగింది. రెండు బ్యాంకుల దక్షిణాఫ్రికా అధిపతులు కూడా హాజరయ్యారు. ఇక్కడ హాజరైన భారత కాన్సుల్ జనరల్ మహేశ్ కుమార్ మాట్లాడుతూ.. భారత్‌తో వాణిజ్యం లేదా ఇతర వ్యాపారం చేస్తున్న కంపెనీలన్నింటికీ తమ సామర్థ్యం పెంపుదలలో తాము సహాయం చేశామని చెప్పారు. వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు సమకూర్చామన్నారు.

## తగ్గిన బంగారం ధర



దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడపడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లో, దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. పదండి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే వారికి మొబిక్విక్ గుడ్‌న్యూస్..

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ రేట్ల కోసం చూస్తున్న వారికి మొబిక్విక్ శుభవార్త చెప్పింది. ఫైనాన్షియల్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ మొబిక్విక్ తన మొబైల్ యాప్‌లో ఆర్థిక సేవల సంస్థల భాగస్వామ్యంతో ఇన్‌స్టంట్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను అందిస్తున్నట్లు ప్రకటించింది.ఆ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9.5 శాతం వడ్డీని అందిస్తామని స్పష్టం చేసింది. ముఖ్యంగా తమ వినియోగదారులను పొదుపు మార్గం వైపు తిప్పడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. మొబిక్విక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ వినియోగదారులకు రూ. 1,000 నుంచి పెట్టుబడిని ప్రారంభించి, కొత్త బ్యాంక్ ఖాతాను తెరవకుండానే సంవత్సరానికి 9.5 శాతం వరకు రాబడిని పొందవచ్చని పేర్కొంటున్నారు. వినియోగదారులు ఏడు రోజుల నుంచి 60 నెలల వరకు డిపాజిట్ వ్యవధిని ఎంచుకోవచ్చు. మొబిక్విక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీలను అందించడానికి మహీంద్రా ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్‌లతో ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే మొబిక్విక్ సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఇతర నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలతో కలిపి ఈ ఎఫ్‌డీలను అందిస్తుంది. భారతదేశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ల ఉన్న ఆదరణ నేపథ్యంలో వారికి మెరుగైన వడ్డీ రేటును అందించేలా ఈ కొత్త పథకాన్ని ప్రారంభించినట్లు మొబిక్విక్ సీఈఓ బిపిన్ ప్రీత్ సింగ్ చెబుతున్నారు. ముఖ్యంగా ఫోన్ ద్వారానే ఎఫ్‌డీ చేసే సదుపాయం ఉండడంతో మారుమూల ప్రాంత ప్రజలు కూడా బ్యాంకును సందర్శించే అవసరం లేకుండా ఎఫ్‌డీ చేయవచ్చని చెబుతున్నారు.



## స్టైలిష్ బైక్ కోసం చూస్తున్నారా..?

టీవీఎస్ విడుదల చేసిన అపాచీ ఆర్ టీఆర్ 160 బైక్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీని ముందు భాగంలో టెలిస్కోపిక్, వెనుక భాగంలో మోనోషాక్ ఫోర్కుల సెటప్ అమర్చారు. ఐదు స్పీడ్ గేర్ బాక్స్, 270, 130 ఎంఎం డిస్కు బ్రేకులు, డ్యూయల్ చానల్ ఏబీఎస్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఈ బండి సుమారు 42 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. దీనిలోని 159.7 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ నుంచి 17.30 హెచ్ పీ, 14.73 టార్క్ ఉత్పత్తి అవుతుంది. ఈ మోటారు సైకిల్ ప్రారంభ ధర రూ.1.24 లక్షలు, టాప్ ట్రిమ్ వేరియంట్ కోసం రూ.1.39 లక్షలు (ఎక్స్ షోరూమ్) ఖర్చవుతుంది. దేశ ప్రజలందరికీ సుపరిచితమైన హీరో కంపెనీ విడుదల చేసిన ఎక్స్ట్రీమ్ 160 ఆర్ వీ స్టైలిష్ లుక్ తో కనిపిస్తోంది. దీనిలో 163.2 సీసీ సింగిల్ సిలిండర్ ఏర్పాటు చేశారు. దాని నుంచి 16.6 హెచ్ పీ, 14.6 ఎన్ఎం టార్క్ విడుదల అవుతుంది. ఐదు స్పీడ్ గేర్ బాక్స్, ముందు యూఎస్ డీ, వెనుక మోనోషాక్ ఫోర్కులు, 276, 220 డిస్క్ బ్రేకులు, సింగిల్ చానల్ ఏబీఎస్ అదనపు ప్రత్యేకతలు. లీటర్ కు 48 కిలోమీటర్ల మైలేజీ ఇచ్చే ఈ మోటారు సైకిల్ రూ.1.38 లక్షలకు (ఎక్స్ షోరూమ్) అందుబాటులో ఉంది. హొండా ఎస్పీ 160 మోటారు సైకిల్ ద్వాదాపు 65 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది. సింగిల్ చానల్ ఏబీఎస్, 276, 220 ఎంఎం డిస్కు బ్రేకులు, టెలిస్కోపిక్ , మోనోషాక్ ఫోర్కులు, ఐదు స్పీడ్ గేర్ బాక్స్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. దీనిలోని 162.71 సీసీ సింగిల్ సిలిండర్ నుంచి 13.27 హెచ్ పీ, 14.58 టార్క్ ఉత్పత్తి అవుతుంది. హొండా ఎస్పీ 160 మోటారు సైకిల్ ధర రూ.1.18 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.1.23 లక్షల వరకూ ఉంది.

### అమ్మకాలు కొనసాగే అవకాశం

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈ వారం కూడా అమ్మకాల ఒత్తిడి కొనసాగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నెలవారీ కాంట్రాక్టులకు గడువు సమీపించడం, దిగ్గజ సంస్థల ఫలితాలు బలహీనంగా వెలువడటం, యాజమాన్యాల అంచనాలూ నిరుత్సాహకరంగా ఉండటం.. మదుపర్లు జాగ్రత్త పడేలా చేయొచ్చు. దీపావళి సందర్భంగా మార్కెట్లకు శుక్రవారం (నవంబరు 1న) సెలవు. అయితే సంవత్ 2081 సంవత్సర ప్రారంభం సందర్భంగా అదేరోజు సాయంత్రం గంటపాటు మూరత్ ట్రేడిరగ్ నిర్వహిస్తారు. ఎఫ్ఐఐల బలమైన అమ్మకాల వల్ల నష్టాలు కొనసాగొచ్చని, సూచీలు స్థిరీకరించుకుంటాయని భావిస్తున్నారు. నిఫ్టీ-50కి తొలుత 23,800-23,900 వద్ద, ఆ తర్వాత 23,400 వద్ద మద్దతు లభించొచ్చని సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. మార్కెట్లు ఇప్పటికే భారీ నష్టాలు చవిచూసినందున, కొంత పుంజుకునే అవకాశాలున్నాయని మరికొందరు విశ్లేషకులు అంటున్నారు. ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, సన్ ఫార్మా ఫలితాల ప్రభావం సోమవారం కనిపించొచ్చు.

8
మంగళవారం
29.10.2024
www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
Public Voice
స్పందన

## పేదవారిని జలగల్లా పీకు తింటున్న
# ప్రైవేట్ ఆస్పత్రులు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపుగా 11సంవత్సరాలు పూర్తి కావస్తున్నా పేదవారికి సరియైన వైద్యం అందడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి కాని హాస్పిటల్ వ్యవస్థలో మార్పు రాలే. వీధికో హాస్పిటల్ , వీధికో మెడికల్ షాపు ,స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని అందినంత కాడికి దోచుకుని ఎందరో పేదవాళ్ళను మోసం చేస్తు జీవిస్తున్నారు. "వైద్యో నారాయణ హారి"అనే నానుడి వాడుకలో ఉంది. పైకి ఒకేలా నవ్వుతు కనబడుతారు కాని లోపల మాత్రం వేరే ఆలోచనలు ఉంటాయి.వివిధ రకాల పేర్లతో స్కానింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి .నోటిస్ బోర్డుపైన కనబడే ధరల సూచిక బోర్డు ఉంటుంది.కాని ఆవిధంగా కాకుండా ఒక్కో స్కానింగ్ కు ఒక్కో రేటు పెట్టి స్కానింగ్ సెంటర్ల యజమానులు డాక్టర్లు కుమ్మక్కై ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారు.ఏదోఒక రోగం వచ్చి హాస్పిటల్ జాయిన్ అయితే రకరకాల స్కానింగ్ పేర్లతో భయపెట్టి డబ్బులు వసూలు చేస్తు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.అవసరం ఉన్న లేకున్నా అది కావాలి ఇది కావాలి అని రక్తం పిండి మరి డబ్బులు వసూలు చేస్తారు. ఈరోజు గ్రామాల్లో అర్.యం.పి %ఆ% పి.యం.పి ప్రాక్టిస్ చేస్తు వారే మెడికల్ షాపు పెట్టుకుని పేద ప్రజలను అమాయక ప్రజలను మోస్తూ చేస్తు పద్దాం గడుపుతున్నారు.కార్పోరేట్ హాస్పిటల్ కి తీసుకొని వెళ్ళి అక్కడి వారితో కమిషన్ మాట్లాడుకొని పేదవారిని మోసం చేస్తుంద్రు.ప్రభుత్వాలు కాని రాజకీయ పార్టీలు కాని ఒకటి ఆలోచన చేయాలి. అదేమంటే ఉచిత పథకాలు కాదు ప్రజలకు ఇవ్వాల్సింది విద్య %ఆ% వైద్యం అందుబాటులో ఉంటే చాలు. ఈవిషయం ప్రభుత్వాలు గుర్తించాలి. డబ్బున్న వారు రకరకాల పేర్లతో స్కానింగ్ సెంటర్లు, హాస్పిటల్, మెడికల్ షాపు పెట్టుకుని పేద మధ్యతరగతి ప్రజలను జలగల్లా పీకు తింటున్న చోద్యం చూస్తున్న ప్రభుత్వం.అధికారులు ఒకసారి ఆలోచన చేయాలి.ఒకపేదవాణికి ఒకరోగంవస్తే లక్షలు ఖర్చు పెట్టాలంటే ఖర్చు చేసే స్థోమత వారికి ఉండదు.అలాంటపుడు దైవంపై ఆధారపడటం తప్ప వేరే ఏమీ చేయలేం.డబ్బులు కట్టేస్థోమత లేదు ప్రాణం కాపాడుకోవాలని ఆశ ప్రాణం మీద తీపి ఇవన్నీ మధ్యతరగతి జీవితాన్ని శాసిస్తున్నాయి. ఈరోజు ఇలాంటివి అన్ని ప్రభుత్వం లో పెద్ద తలకాయలు కాదంటారా. డబ్బులు పెట్టి కొని అమాయకులను ఆడుకుంటున్నారు ..ఇది వాస్తవం కాదా. దీనిని ఎందుకు ఆలోచించడం లేదు. ఇలాంటి వాటిని సపోర్టు చేయకుండా చట్టాలు ,సెక్షన్లు తీసుకురావాలి. ఇలాంటి చట్టాలు ఉన్నపుడే ఎవరికైనా భయం ఏర్పడుతుంది. వాళ్ళ పేరు, పలుకుబడి నాశనం అవుతుంది కనుక చేయడానికి భయపడుతారు. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలి. కఠినంగా వ్యవహారించాలి. అప్పుడే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నా ఆలోచన .



**– మధుసూధన్ గౌడ్,
సింగోటం
"గ్రా"కొల్లాపూర్'మం',
నాగర్ కర్నూల్ జిల్లా.
9908677543.**

## ప్రపంచాన్ని కుగ్రామంగా
# మార్చిన అంతర్జాల విప్లవం

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ ఏఐ-ఎంఎల్ యుగం వరకు మానవ పరిణామక్రమంలో ఊహకందని మార్పులు ఉప్పెన వలె విశ్వమానవాళిని చుట్టేస్తూ, జీవనశ్కైలిలో అద్వితీయ మార్పులకు నాంది పలుకుతున్నది. భూమి కుగ్రామమైంది. దేశ సరిహద్దులు వెలవెలబోతున్నాయి. దూరాలు దగ్గరైపోయాయి. క్షణాల్లో ప్రపంచంలో ఏమూలలో ఉన్న వ్యక్తితో అయినా వీడియో కాల్ చేసి ముచ్చట్లలో మునిగి పోయే రోజులు వచ్చాయి. స్మార్ట్‌ఫోన్‌లో విశ్వం ఇమిడి పోయింది. అర చేతిలో వైకుంఠం వెలసింది. స్మార్ట్ చరవాణి మానవ దేహంలో అంర్భాగమైంది. యూట్యూబ్, యూపిఐ చెల్లింపులు, ఆన్‌ల్కైన్ వ్యాపారాలు, ఫేస్‌బుక్కుల చిత్రాలు, ట్విట్టర్ కూతలు, మెసెంజర్ మాయలు, గూగుల్ విషయ మతలబులు, ఇన్స్టాగ్రామ్ ఇకమతులు, వాట్స్‌అప్ వయ్యారాలు, ఏఐ-ఎంఎల్ అద్భుత మర మనుషులు లాంటి సామాజిక మాద్యమాల్లో తలదూర్చకుండా పొద్దు గడవడం లేదు. సెల్‌ఫోన్ చేతుల్లో లేకపోతే మనసు మనసులో ఉండడం లేదు. సంటోడికి ముద్ద దిగాలంటే స్మార్ట్‌ఫోన్ లేదా టీవీలో వీడియో చూపాల్సిందే. ఈ అత్యద్భుత అసాధ్యాలను సుసాధ్యం చేయడానికి మానవుడు కనిపెట్టిన అపూర్వ "ఇంటర్‌నెట్ లేదా అంతర్జాలం" అనేదే ఏకైక ఎలక్ట్రానిక్ సాధనంగా ప్రపంచం ముందు నిలిచింది. అంతర్జాల వల భూమిని చుట్టి 850 కోట్ల విశ్వ మానవాళిని ఒకే వలలో కూర్చి ఏకం చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వ్యవస్థలను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచార వితరణ చేయడమనే బాధ్యతలను "అంతర్జాలం" సునాయాసంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నది. నేటి 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ లేదా వరల్డ్ వైడ్ వెబ్'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ – లీ' ద్వయం కనుగొన్నారు. ఇది 1991 నుంచి ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. వరల్డ్ వైడ్ వెబ్, ఇంటర్నెట్ ప్రక్రియలు గత ఐదు దశాబ్దాలుగా పల్లెల నుంచి పట్నాల వరకు తమ ఉనికితో మానవాళికి ఊపిరిగా నిలుస్తున్నాయి. మానవ జీవితాల్లో పెనుమార్పులకు నాంది పలికాయి. 29 అక్టోబర్ 1969న కాలిఫోర్నియా



యూనివర్సిటీలో 'చార్లీ క్లైన్ – లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చొరవతో తొలి సారి 'ఎల్‌ఓ' అనే లాగిన్ పదాన్ని ఎలక్ట్రానిక్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడంతో ఆ అద్భుత ఘట్టానికి పట్టాభిషేకం చేస్తూ ప్రపంచ మానవాళి ప్రతి ఏట 29 అక్టోబర్ రోజున "ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే లేదా అంతర్జాతీయ అంతర్జాల దినం" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రారంభంలో 'ఇంటర్నెట్'ను 'ఆర్పనెట్'గా పిలిచే వారు. నేడు ఇంటర్నెట్ వేదికగా వాయువేగాన్ని అధిగమించి క్షణాల్లో 'ఇన్ఫర్‌మేషన్ సూపర్ హైవే' రూపంలో సమాచారాన్ని వితరణ చేయడం సర్వసాధారణం అయ్యింది. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ లేదా నెట్ మమ్' ప్రవేశ పెట్టారు. 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' ఫేస్‌బుక్‌ను కనిపెట్టాడు. 1971లో తొలిసారి 'రే టాంలిన్సన్' ద్వారా ఈ-మేయిల్ పంపడం జరిగింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్, 2005లో యూట్యూబ్ లాంటి సామాజిక మాద్యమాల ఉప్పెనలు వచ్చి మానవాళిని సమాచార సముద్రంలో ముంచేస్తున్నాయి. ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్' అని పిలుస్తున్నాం. గూగుల్ అనగా 'గ్లోబల్ ఆర్గన్కైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్త్' అని అర్థం చేసుకోవాలి. నేడు ప్రతి ఇంట, వ్యక్తి వెంట, కార్యాలయాల్లో కూడా స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఐప్యాడ్స్, ల్యాబ్‌లాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలు, టీవీలు లాంటి పలు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు 'వైఫై' సహాయంతో ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. నేడు విశ్వవ్యాప్తంగా 50 మిలియన్ హార్స్ పవర్లకు పైగా విద్యుత్తు వినియోగించుతున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదు బిలియన్ల (60 శాతం జనాభాకు పైగా) ఇంటర్నెట్ వినియోగదారులు, 4 బిలియన్లకు పైగా చరవాణి వాడకందారులు, ప్రతి రోజు ఒక మిలియన్ల ప్రజలు ఇంటర్నెట్‌కు నూతన వినియోగదారులుగా చేరుతున్నారు. ప్రపంచ జనాభా సగటున 2 గంటల 16 నిమిషాలు ఇంటర్నెట్‌ను వాడుతున్నారు. అత్యధిక జనం వాడుతున్న సామాజిక మాద్యమాల్లో గూగుల్, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లు ముందు వరుసలో ఉన్నాయి. నేడు అంతర్జాలం పుణ్యాన ఈ-మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌ల్కైన్ చర్చలు, ఈ-విద్య, వీడియో గేమ్స్, స్నేహితుల ముచ్చట్లు, ప్రింట్ మీడియా, సామాజిక మాద్యమాలు, విజ్ఞాన వినిమయాలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆర్థిక లావాదేవీలు, ఓటిటి వేదికలు, సినిమాలు, ఫైల్ ట్రాన్స్‌ఫర్లు, వర్చువల్ మీటింగ్స్, ఈ-ల్కైబ్రరీలు, బ్యాంకింగ్ సేవలు, రవాణా రంగాలు లాంటి అసంఖ్యాక రంగాలు ఇంటర్నెట్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. మానవాళికి వరంగా మారిన ఇంటర్నెట్ నేడు కొందరికి శాపంగా కూడా మారుతున్నది. ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రబుద్ధులు రోజు రోజుకు పెరుగుతున్నారు. పోర్న్‌సైట్లు, సైబర్ నేరాలు, పిల్లలు ఇంటర్నెట్ దురలవాటుగా మారడం, గంటల తరబడి నెట్ వాడడంతో అనారోగ్యాల పాలు కావడం, దుర్వినియోగాలు పెరగడం, స్థూలకాయ రుగ్మతలు, ఒత్తిడి పెరగడం, ఓపిక తగ్గడం, నిద్రలేమా సమస్యలు, పనిలో ఏకాగ్రత కొరవడడం, ఆన్‌ల్కైన్‌లో అనవసర వస్తువులు సహితం కొనడం, ఆన్‌ల్కైన్ మోసాలు లాంటి విషవలలో పడిపోవడం చూస్తున్నాం.

# భారతీయ గ్రంథాలు.. కీర్తి సంకేతాలు

అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంధానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్ధశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాధా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెప లాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జ పత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా ల్కైతే, తిరిగి ప్రతి లేఖనాలవు తాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్థపరుడ్కై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువుల్కైనాయి, చ్కైనా, టిబెట్, ఆఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసు కెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వ్యాయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రాతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంధాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపంచంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంధాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభ్కై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బల్కైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ద మయ్యే సౌలభ్యం ఏర్పడిరది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహు కష్టంతో కూడు కునేది. ముద్రణా యంత్రాల ఆధునీ కరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటల్కైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అంద మైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడు తున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవు తున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనా త్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉ ఒడాన్ని చూస్తూనే ఉన్నాం. ఇలాంటి స్థితిలో పుస్తక ప్రదర్శన నిర్వహించడం చాలా ఉపయుక్తం. 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయ వాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. 1980ల్లో రాజమండ్రిలో ఒక దశాబ్దం పాటు పుస్తక మహోత్సవాన్ని అక్కడి నిర్వాహకులు నిర్వహించారు. రాజమండ్రి పుస్తక ప్రదర్శన నిలిపి వేయడంతో నేషనల్ బుక్ ట్రస్ట్ సహాయంతో 1989 అక్టోబరు 29 నుంచి నవంబరు 8 వరకు విజయవాడలో మొదటి పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఆ స్ఫూర్తితో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి ఆ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిఏటా విజయ వాడ పుస్తక మహోత్సవం గత 34 ఏళ్లుగా విజయ వాడ నగరంలో కొనసాగించడం అభినందనీయం. బహుభాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే అవుతుంది. అందుకే చాలా మందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జారతలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, మరచిపోలేని అనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.

# ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన అవసరం

## విషాదం మిగిల్చిన ఒడిషా తుఫాను సంఘటన

1971లో ఒడిషాను (అప్పటి ఒరిస్సా) అతలాకులం చేసిన తుఫాను, ప్రకృతి ప్రతాపానికి నిదర్శనంగా మిగిలింది. ఈ తుఫాను అత్యంత శక్తిమంతమైనదిగా పరిగణించ బడుతుంది. అధిక వేగంతో వీచిన గాలులు, భారీ వర్షాలు, తీరప్రాంతాల్లో భారీ అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వేల మంది మృతి చెందగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వ్యవసాయ భూములు, ఇళ్ళు, మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీరప్రాంత వృక్షసంపద, జీవవైవిధ్యం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒడిషా ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, పునర్నిర్మాణానికి ఎంతో కాలం పట్టింది. ఆర్థిక నష్టం అంచనాకు అందనిది. 1971లో ఒడిషాను (అప్పటి ఒరిస్సా) అతలాకుతలం చేసిన తుఫాను భారత దేశంలో ప్రకృతి వైపరీత్యాల ప్రతాపాన్ని చాటిచెప్పింది. ఈ తీవ్ర తుఫాను వల్ల ఊహాతీత విధ్వంసం జరిగింది. తుఫాను ఉప్పెన ఒడిశా తీరంలోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది, 10,000 మందికి పైగా మరణించారు. 50,000 పశువులు చని పోయాయి. వందల వేల చెట్లు నేలకూలాయి. తుఫాను 800,000 కంటే ఎక్కువ ఇళ్లను ధ్వంసం చేసింది. రోజుల తరబడి కమ్యూనికేషన్లు, విద్యుత్ ల్కైన్లు తెగిపోవడంతో విపత్తు వార్త బయటి ప్రపంచానికి అందకుండా చేశారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయి, లక్షలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఈ తుఫానుతో భారీ వర్షాలు, 300 కి.మీ.ల వేగంతో వీచిన గాలులు, తీరప్రాంతాల్లో అతిపెద్ద అలలు తీరని విధ్వంసాన్ని సృష్టించాయి. వ్యవసాయ భూములు, ఇళ్ళు, తీరప్రాంతంలో ఉన్న వృక్ష సంపద, జీవవైవిధ్యం తీవ్రంగా నష్టపోయాయి. ఒడిషా ఆర్థిక వ్యవస్థ ఈ తుఫాను ప్రభావం నుంచి కోలుకోవడానికి సంవత్సరాల సమయం పట్టింది. ఈ సంఘటన అనంతరం, విపత్తుల నిర్వహణలో ముందస్తు చర్యలు, అవగాహన, పునర్నిర్మాణ ప్రణాళికలు ఎప్పటికప్పుడు మున్ముందుకు రావాల్సిన అవసరం స్పష్టమైంది. ప్రకృతి వైపరీత్యాలు అంటే ప్రకృతి సృష్టించే భారీ సంఘటనలు, ఇవి పర్యావరణాన్ని, జీవ సారాన్ని, ప్రజల ఆస్తి, ప్రాణాల్ని ప్రభావితం చేస్తాయి. తుపానులు, వరదలు, భూకంపాలు, సునామీలు, కరువు, అగ్నిపర్వతాలు వంటి విపత్తులు మనకు పెద్ద ముప్పుగా నిలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు కాకుండా మానవ చర్యల వల్ల కూడా విపత్తులు సంభవిస్తాయి. ఉగ్రవాదం, యుద్ధాలు, అణు బాంబులు, పరిశ్రమల కాలుష్యం వంటి మానవ నిర్మిత విపత్తులు మన భద్రత, ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. ఇవి ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారడంతో పాటు, పర్యావరణాన్ని కూడా నాశనం చేస్తాయి. భారతదేశంలో ప్రకృతి వైపరీత్యాలు తరచూ సంభవిస్తూనే ఉన్నాయి. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్ ప్రకారం గత మూడున్నర దశాబ్దాల్లో భారత్‌లో దాదాపు 431 రకాల ప్రకృతి విపత్తులు సంభవించాయి. ఈ విపత్తుల వల్ల 1,43,000 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 15 కోట్ల మందికి పైగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావానికి గురయ్యారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, ఈ విపత్తుల కారణంగా భారతదేశ జాతీయ ఆదాయంలో ఏటా సుమారు 2.25 శాతం నష్టం



సంభవిస్తోంది. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం, 20 సంవత్సరాల కాలంలో ప్రకృతి వైపరీత్యాలు భారతదేశంలో సుమారు 7,950 కోట్ల డాలర్ల నష్టాన్ని కలిగించాయి.ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు సన్నాహాలు మరియు విపత్తు నిర్వహణ ద్వారా వాటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. సహాయ చర్యలను మరింత సమర్థంగా అమలు చేయడానికి ప్రజలలో అవగాహన పెంపొందించాలి. విపత్తుల నిర్వహణ కోసం పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు కలిసి ముందడుగు వేయాలి. విపత్తులకు ముందుగానే పునరుద్ధరణ ప్రణాళికలు తయారు చేయడం, ప్రజలకు శిక్షణ ఇచ్చి అప్రమత్తం చేయడం వంటి చర్యలు అవసరం. ప్రపంచవ్యాప్తంగా కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) నిబంధనలు ప్రకృతి పరిరక్షణకు అనేక విభాగాలను అమలు చేస్తుంది. 1991లో భారత ప్రభుత్వం ఈ నిబంధనలు అమలులోకి తెచ్చింది. ఈ నిబంధనలు తీరప్రాంతాలలో నిర్మాణం, పరిశ్రమలు వంటి కార్యక్రమాలకు నిరోధం కల్పిస్తాయి. కానీ, అభివృద్ధి పనుల పేరుతో మడ అడవులు, హరిత వనాలు వంటి ప్రకృతి వనరులను విచ్ఛిన్నం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిర్దిష్ట బడ్జెట్ కేటాయించి, నష్టం అంచనాలలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రకృతి వనరులను కాపాడవచ్చు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించేందుకు విపత్తు నిర్వహణపై దృష్టి సారించాలి. తీరప్రాంతాలలోని మడ అడవులు, చిత్తడి నేలలు, హరిత వనాలను పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల నివారణకు తగిన నిధులను సమకూర్చడం, గ్రీన్ కవర్ ను పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని కాపాడడం వంటి చర్యలు అత్యవసరం.

# అసలు నిజం నేటి ఇజం

నాణేనికి ఒకవైపు చూడటమే
మనకు అలవాటైపోయిన ప్రక్రియ
నిజాన్నైనా , అబద్ధాన్నైనా
అభిమానాల పొరలు కప్పుకొని
అస్మదీయుల తెరలు విప్పుకొని
మన కోణం నుండే విశ్లేషణ చేసేస్తాం !

న్యూటన్ గమన సూత్రాలు
మనకేమాత్రం వర్తించవు !
ఏ బలప్రయోగం లేకుండానే
వస్తువులు కదిలిపోతాయని
ప్రచారం చేస్తాం
పొగ రాకుండానే
జ్వాలలెగిసిపోతాయని
ఊదరగొడతాం
అటునుండి కదలిక లేకుండానే
ఇటునుండి యుద్ధాలు
మొదలైపోతాయని
బాకాలూదుతాం !

తలలూపడానికి
చప్పట్లుకొట్టడానికిజీ
మన జనం మనకెలాగూ వున్నారు
పదాలు వల్లించడానికి
ఉపన్యాసాలివ్వడానికి
శిక్షణ పొందిన మన ప్రచారకులు
సర్వసన్నద్ధంగా ఉంటారు!

కాదని ఎవరైనా ప్రశ్నిస్తే
మనల్ని నిలబెట్టి వ్యతిరేకిస్తే
ముందే పోగేసిన బురదను
తలాపిడికెడు వాళ్లపై జల్లుతాం
ఇంకెవ్వరూ నోరెత్తకుండా
సర్వశక్తులూ ప్రయోగిస్తాం !

అణచివేతలూ ,అణగదొక్కడాలూ
నాణేనికి రెండువైపులా
సమానంగా వున్నాయనే
యదార్ధం మన తలకెక్కదు
వాస్తవ చిత్రం మనకు కనబడదు !

మనకు కనిపించేది
మనం చూసేది
మనం చెప్పేది, మనకు నచ్చేది
నాణేనికి ఒకవైపు మాత్రమే !
రెండోవైపుని
అభిమానాల పొర కప్పివుంటుంది
అస్మదీయుల తెర
విప్పివుంటుంది !

దేన్నైనా , ఎవరినైనా
గుడ్డిగా నమ్మడం
గుడ్డిగా వ్యతిరేకించడం
ఇదే అసలు నిజం
నేటి ఇజం !

**– పి. లక్ష్మణ్ రావ్
విజయనగరం
9441215989**

www.varadhinews.com

9

మంగళవారం
29.10. 2024

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక

FEATURES ముచ్చట






# ఏ కూరగాయలు తింటే ఎసిడిటీ వస్తుంది?

ఆహారపు అలవాట్లు ఆరోగ్యంగా ఉంటే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది, వ్యాధులు కూడా దూరంగా ఉంటాయి. ఏది ఏమైనప్పటికీ, మారుతున్న సీజన్లలో మీ ఆహారాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో చిన్నపాటి అజాగ్రత్త ఆరోగ్యానికి ప్రమాదకరం. చాలా సార్లు, వాటిని ఆరోగ్యంగా భావించి తిన్నవి కూడా శరీర సమస్యలను పెంచుతాయి. మీ ఆహారంలో విటమిన్లు, ఖనిజాలు , పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలని డైటీషియన్ మోహిని డోంగ్రే అంటున్నారు. కానీ రోజూ తినే కొన్ని కూరగాయలు ఉన్నాయి, ఇవి కడుపులో గ్యాస్ లేదా ఉబ్బరం సమస్యలను కలిగిస్తాయి. అసిడిటీ విషయంలో ఏ కూరగాయలు తినకూడదో నిపుణుల ద్వారా తెలుసుకుందాం. మీకు ఇప్పటికే గ్యాస్ సమస్య ఉంటే మీ ఆహారంలో బెండకాయను చేర్చుకోకండి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బెండకాయ తినడం వల్ల శరీరంలో గ్యాస్ రుగ్మతలు పెరుగుతాయి. కడుపులో గ్యాస్ , ఎసిడిటీ సమస్యలు రావడానికి ఇదే కారణం. క్యాబేజీ కూర: గ్యాస్ సమస్య ఉన్నట్లయితే క్యాబేజీ లేదా ఈ జాతికి చెందిన బ్రోకలీ, కాలీఫ్లవర్ , క్యాబేజీ వంటి ఇతర కూరగాయలను తినవద్దు. మీకు కడుపు ఉబ్బరం వంటి ఏదైనా సమస్య ఉంటే క్యాబేజీని తినకండి. దీంతో సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది. టొమాటో: టొమాటోను ప్రతి వంటకంలోనూ ఉపయోగిస్తారు. కానీ ఇది కూడా ఆ కూరగాయల జాబితాలో చేర్చబడిరది, ఇది తినడం వల్ల ఎసిడిటీ సమస్యలు వస్తాయి. మీకు ఇప్పటికే కడుపు ఉబ్బరం సమస్య ఉంటే, టమోటాలు ఎక్కువగా తినకండి. బంగాళదుంపలు తినడం: బంగాళదుంపలు విస్తృతంగా ఉపయోగించే కూరగాయలు. కూరగాయలు, పరాటాలతో సహా అన్ని రకాల వంటకాలు దీని నుండి తయారు చేస్తారు. బంగాళదుంపలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ , ఎసిడిటీ సమస్యలు వస్తాయి. బంగాళాదుంపలను వీలైనంత తక్కువగా తినడానికి ప్రయత్నించండి. అయితే, మీరు పదేపదే అపానవాయువు లేదా గ్యాస్ సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఏ విధంగానూ అజాగ్రత్తగా ఉండకూడదని డైటీషియన్లు కూడా చెబుతున్నారు.

# పళ్లుతోముకోకుండా ఉదయాన్నే నీళ్లు తాగడం మంచిదేనా?

చాలామంది ఉదయం ఖాళీ కడుపుతో పుష్కలంగా నీరు త్రాగడానికి ఇష్టపడతారు. దీంతో శరీరంలోని మురికి తొలగిపోయి పొట్ట శుభ్రంగా ఉంటుందని భావిస్తారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఉదయం ఖాళీ కడుపుతో నీటిని తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి, ప్రతి ఉదయం నిద్రలేచిన తర్వాత మీరు చేయవల్సిన మొదటి విషయం 1 లేదా 2 గ్లాసుల నీరు తాగడం. కానీ, చాలామంది ఉదయాన్నే పళ్లు తోముకున్న తర్వాత నీళ్లు తాగితే మరికొందరు బ్రష్ చేయకుండానే నీళ్లు తాగుతున్నారు. అటువంటి పరిస్థితిలో, ఉదయం ఖాళీ కడుపుతో నీరు త్రాగడానికి పళ్ళు తోముకోవడం అవసరమా లేదా అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీరు తాగడం వల్ల మీ ఆరోగ్యం బాగుంటుందని నిపుణులు అంటున్నారు. దీని ద్వారా శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఇది కాకుండా, ఇది అనేక కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం అందిస్తుంది. నీరు త్రాగడం వల్ల మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. అంతేకాకుండా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చాలా మంది బ్రష్ చేయకుండా ఉదయం ఖాళీ కడుపుతో నీరు త్రాగడానికి ఇష్టపడతారు. మరికొందరేమో చాలా మంది బ్రష్ చేసిన తర్వాత నీరు తాగుతారు. ఉదయాన్నే పళ్లు తోముకోవడం, నీళ్లు తాగడం వల్ల శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు. బ్రష్ చేసిన తర్వాత నీళ్లు తాగడం వల్ల శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చు. కానీ పళ్ళు తోమకుండా ఖాళీ కడుపుతో నీరు త్రాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది జలుబు, దగ్గు మరియు ఫ్లూ నుండి కాపాడుతుంది. ఉదయాన్నే పళ్ళు తోముకోకుండా నీరు తాగడం వల్ల మెరిసే చర్మం, జుట్టు ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. దీంతో పొట్ట సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది నోటి అల్సర్ల నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తుంది. అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట పళ్లు తోమకుండా నీళ్లు తాగడం వల్ల మేలు జరుగుతుంది. ఇది బీపీని అదుపులో ఉంచుతుంది. అలాగే, పెరుగుతున్న బరువును సులభంగా నియంత్రించవచ్చు. ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం వల్ల నోటి దుర్వాసన నుండి ఉపశమనం లభిస్తుంది. రాత్రి నిద్రిస్తున్నప్పుడు నోటిలో లాలాజలం లేకపోవడం వల్ల నోరు పొడిబారడం వల్ల బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీనివల్ల నోటి దుర్వాసన వస్తుంది. కాబట్టి, ఉదయం నిద్రలేచిన తర్వాత ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం మంచిది.

## బెల్లీఫ్యాట్ క్యాన్సర్‌కు దారితీస్తుందా..!



ప్రస్తుత రోజుల్లో చాలామంది బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. ఈ బెల్లీ ఫ్యాట్ సమస్య రావడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. అతిగా తినడం, తిన్న తర్వాత కూర్చోవడం, ఎక్కువసేపు కూర్చొని పని చేయడం ఇలా ఎన్నో రకాల కారణాల వల్ల ఈ బెల్లీ ఫ్యాట్ సమస్య వస్తూ ఉంటుంది. అయితే కొంతమంది ఈ బెల్లీ ఫ్యాట్ వల్ల ఏమవుతుందిలే అని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. కానీ బెల్లీ ఫ్యాట్ ను నిర్లక్ష్యం చేస్తే అది క్యాన్సర్ కు దారితీస్తుందని చెబుతున్నారు. మరి ఇందులో నిజానిజాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. సాధారణంగా కొవ్వు అనేది శరీరంలో ఐదు వేరువేరు భాగాలలో నిలువ ఉండబడుతుంది. చర్మం కింద కొవ్వు పేరుకు పోతే దానిని సబ్కటానియస్ కొవ్వుఅని అంతర్గత అవయవాలు చుట్టూ ఉంటే విసెరల్ కొవ్వు అని అంటారు. ఎముక మధ్యన కొవ్వుని మధ్య కొవ్వు అని కండరాల కొవ్వుని ఇంట్రామస్కులర్ కొవ్వు అని అంటారు. అయితే శరీరంలోని శక్తిని లిక్విడ్ ల రూపంలో నిల్వ చేస్తుంది. పొట్ట దగ్గర ఉన్న కొవ్వు చాలా ప్రమాదకరమైనది. బాహ్య కొవ్వుని చూడటం గ్రహించడం చాలా సులభం. కానీ విసెరల్ చూడటం కష్టం, ఎందుకంటే ఇది పూర్తి కడుపులోని గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, కడుపు వంటి అన్ని ప్రధాన అవయవాలు చుట్టూ ఉంటుంది. ఈ అవయవాలను అధికంగా ప్రభావితం చేస్తుంది. దీని వలన చాలా ప్రాణాంతక పరిణామాలు ఏర్పడతాయని చెబుతున్నారు. ఒకటి క్యాన్సర్ నిద్రలేమి, నిద్ర లేక డిప్రెషన్, రక్తపోటు, కార్డియాక్ డిసీజ్ లేదంటే హార్ట్‌స్ట్రోక్ లేదా టైప్ టు డయాబెటిస్, కాలేయం వాపు వంటి సమస్యలు ఎక్కువగా వస్తాయట. విసెరల్ కొవ్వు వదిలించుకోవడం చాలా కష్టం అని చెబుతున్నారు. ఒత్తిడి హార్మోన్ కాటిసాల్ ఒక సమస్య ఇది సకాలంలో అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది. ధ్యానం యోగా ద్వారా మీరు వత్తిడి లేని జీవితాన్ని గడపడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## అంజీర్ వాటర్ తాగితే చాలు.. అద్భుతమైన ప్రయోజనాలు!

అంజీర్ పండ్ల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయి అన్న విషయం మనందరికి తెలిసిందే. ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అయితే కేవలం అంజీర్ పండ్ల వల్ల మాత్రమే కాకుండా అంజీర్ నీరు కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చెబుతున్నారు. ఒకటి లేదా రెండు అంజిర్లను ఒక కప్పు నీటిలో రాత్రి నానబెట్టి మరుసటి రోజు వాటిని పీల్చుకొని ఉబ్బి పోనివ్వండి. తర్వాత రోజూ ఉదయం ఈ నీరు తాగి నానబెట్టిన ఆ అంజీర్ తినటంతో మీ రోజుని ప్రారంభించాలని చెబుతున్నారు. అలా ఖాళీ కడుపుతో నానబెట్టిన అంజీర్ నీరు తాగడం వలన ఆరోగ్యకరమైన పునరుత్పత్తి వ్యవస్థ ఏర్పడుతుందట. ఇందులో ఉండే అధిక యాంటీ ఆక్సిడెంట్, ఫైబర్ కంటెంట్ కారణంగా మెనోపాజ్ సమస్యలను, హార్మోన్ల అసమతుల్యత నుండి రక్షిస్తుందట. అలాగే మలబద్ధకంతో బాధపడే వారికి ఈ అంజీర్ నీరు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందట. ఇది సాధారణ ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుందట. అందువల్ల మలబద్ధకంతో బాధపడేవారు ఈ అంజీర్ వాటర్ ని ప్రతిరోజు ఖాళీ కడుపుతో తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆరోగ్యం నిపుణులు చెబుతున్నారు. అలాగే బరువు తగ్గించుకోవడానికి డైట్ లో ఉన్నట్లయితే అంజీర్ ని మీ ఆహార జాబితాలో చేర్చుకోవచ్చని చెబుతున్నారు. కాగా అంజీర్ శరీరానికి ఫైబర్ ఆరోగ్యకరమైన మోతాదుని అందిస్తుందట. అలాగే అంజీర్ వాటర్ తాగడం వలన అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ని వదిలించుకోవడానికి, రక్తపోటుని తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు. క్రమంగా కరోనరీ ఆర్టరీ బ్లాక్ ను నివారించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందట. అలాగే అంజీర్లో పొటాషియం ఎక్కువగా ఉంటుందట. కాబట్టి ఈ అంజీర్ నానబెట్టిన నీటిని తాగడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు మెయింటెన్ అవుతాయి. ఇందులో ఉండే క్లోరోజెన్సీ ఆసిడ్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి టైప్ టు మధుమేహ వ్యాధి కిలస్తులు అంజీర్ నీటిని తాగుతూ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవచ్చని చెబుతున్నారు.



వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

## ఉచిత సిలిండర్లతో 7లక్షల మందికి లబ్ది

**పథకం కోసం గ్యాస్ కంపెనీలకు 900 కోట్లు చెల్లింపు**
**పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



**గుంటూరు,అక్టోబర్ 28 :** ఉచిత సిలిండర్లతో 7లక్షల మందికి లబ్ది చేకూరనుందని, పథకం కోసం గ్యాస్ కంపెనీలకు 900 కోట్లు చెల్లింపు చేశామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధికి కావాల్సిన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇన్‌చార్జి మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో తొలిసారి సమీక్షా సమావేశం నిర్వహించినట్లు వివరించారు. జిల్లాకు రావాల్సిన నిధులపై చర్చించామని చెప్పారు. దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీకి సంబంధించిన విషయంపై చర్చించినట్లు తెలిపారు. ఏడు లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని చెప్పారు. 29 నుంచి లబ్దిదారులు బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. రూ. 900 కోట్లు ముందుగానే గ్యాస్ కంపెనీలకు చెల్లించనున్నామని తెలిపారు. రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. అధికారులు, రాజకీయ నాయకులు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో కీలకమైన జిల్లా గుంటూరు అని చెప్పారు. సర్వతోముఖాభివృద్ధి చేసే విధంగా సమీక్షా చేశామని అన్నారు. ఏ ఏ అంశాలపై దృష్టి సారించాలనే వాటిపై సమీక్ష చేశామని చెప్పారు. అభివృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కూడా చర్చించామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కాలువల ఆధునికీకరణపై ఎమ్మెల్యేలతో సమీక్షా చేశామని. నిధుల సమీకరణపై త్వరలోనే శుభవార్త చెబుతామని అన్నారు. సూర్యలంక బీచ్ పర్యాటక కేంద్రమని. వీటిని అభివృద్ధి చేసిన తర్వాత మెయింటనెన్స్ కోసం ఛార్జీలు వసూలు చేయాలని ఆలోచన చేస్తున్నామని అన్నారు. సీ ప్లేన్‌ను వచ్చే నెల 9 నుంచి ప్రారంభిస్తామని తెలిపారు. నాలుగు బీచ్‌ల్లో వీటిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందుకోసం త్వరలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అవినీతికి పరాకాష్ట రుషికొండ భవనాలని ఆరోపించారు. వాటిని ఏవిధంగా ఉపయోగించాలన్న అంశంపై సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని అన్నారు. శాఖల మధ్య సమన్వయం కోసం సీఎం చంద్రబాబు సబ్ కమిటీ వేశారని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# 2026లో జనాభా లెక్కలు

**వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ**

- సెన్సెస్ తర్వాత లోక్‌సభ సీట్ల పునర్విభజన
- జనగణనపై కేంద్రం కీలక ప్రకటన
- చివరి సారిగా 2011లో జనాభా లెక్కలు

**2026 వరకు కొనసాగనున్న ప్రక్రియ**

**దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడా నికి దాదాపు 18 నెలల సమయం పడుతుంద ని అధికారులు అంచనా వేస్తున్నారు. హెూం శాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనా భా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28 :** దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హెూంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్–82, ఆర్టికల్–170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది.

కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# నా గురువు, నా మెంటార్ నా స్ఫూర్తిదాత



- అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు
- చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత
- అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు. ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. నా నోట మాట రాలేదు. నా మనసు అమితానందంతో నిండిదిపోయింది. ఆ రోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్ షా, చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటి నుంచి ఆ మాటలు రావడం అంటే ఎంత పెద్ద విషయమో కదా. ఆయన మాటలు నన్ను ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవని చిరంజీవి చెప్పారు. నేను 1990లో హిందీలో తొలి సినిమా (ప్రతిబంధ్) చేసినప్పుడు అమితాబ్‌కు చూపించాను. ఆయన సినిమా చూస్తున్నంతసేపూ చాలా ఆందోళనగా ఉన్నాను. ఆయనకు నచ్చుతుందో లేదో అని అనుకుంటూ ఉన్నా. సినిమా అయ్యాక ఆయన వచ్చి 'శక్తివంతమైన నటన నీది, సమాజానికి అవసరమైన సినిమా ఇది' అని మెచ్చుకున్నారు. ఆ మాటలు నాకు ఎంతో శక్తినిచ్చాయి. ఆ సమయంలో నేను పిల్లాడిని అయిపోయి ఆయన మాటలకు సంతోషించాను. నా కెరీర్ ప్రారంభం నుంచి ఆయన నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆయన 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లినప్పుడు, మా ఇంట్లో శుభకార్యాలకు వచ్చినప్పుడు ఆయన నాపై ఎంతో ప్రేమ చూపిస్తారని తెలిపారు. 'సైరా'లో నా గురువు పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఎలా సంప్రదించాలా? అని సినిమా టీమ్ ఆలోచిస్తుండగా.. నేను ఆయనకు ఓ మెసేజ్ చేశాను. ఆయన నుంచి రిప్లయ్ రాకపోతే అక్కడితో ఆ ప్రయత్నం ఆపేద్దాం అనుకున్నాను. కానీ ఆయన వెంటనే రెస్పాండ్ అయ్యారు. దాంతో నేను సినిమాలో పాత్ర కోసం చెప్పాను. సినిమాలో మీరు నాకు గురువుగా నటించాలి అని కోరాను. దానికి ఆయన 'నేను చేస్తాను' అని చెప్పారు. మీ కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అని అడిగాను. దానికి ఆయన 'నా గురించి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కర్లేదు. నేను నా గురించి చూసుకుంటాను' అని చెప్పారు. అదీ ఆయన గొప్పతనం. సినిమా ఆఖరి రోజు 'ఫార్మాలిటీస్' (పారితోషికం) గురించి మొహమాటపడుతూ అడిగాను. దానికి ఆయన 'ఫార్మాలిటీస్ ఏమీ అక్కర్లేదు. నువ్వు నా స్నేహితుడివి. నీ మీద ప్రేమాభిమానాలతో ఈ సినిమా చేస్తున్నాను. నన్ను ఇన్‌సల్ట్ చేయొద్దు' అని అన్నారు. అది ఆయన నా మీద చూపించే అభిమానం అని 'సైరా' రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరంజీవి. అమితాబ్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. అందరి ముందు నా మనసు లోతుల్లోంచి చెబుతున్న మాటలు ఇవి. నేను మీకు ఏమి తిరిగి ఇవ్వగలను. మీకు ధన్యవాదాలు చెప్పడం తప్ప. మీకు ఆ దేవుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. 'తెలుగులో ఇంట గెలిచి రచ్చ గెలవాలి అని ఓ నానుడి ఉంది. నా విషయంలో రచ్చ గెలిచి ఇప్పుడు ఇంట గెలిచాను ఏమో అనిపిస్తోంది.

సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నా ఇల్లు అనుకునే పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజండరీ పురస్కారం ప్రదానం చేయబోయారు. ఆ సమయంలో చాలా ఆనందమేసి ధన్యుణ్ని అనుకున్నా. కానీ ఆ రోజు కొన్ని ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కొందరు హర్షించని ఆ సమయంలో ఆ పురస్కారాన్ని తీసుకోవడం సముచితం అనిపించలేదు. అందుకే ఆ రోజు ఆ అవార్డుని ఓ క్యాప్సుల్ బాక్స్‌లో పడేసి.. నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుంటాను అని చెప్పాను. అంటే ఆ రోజు నేను ఇంట గెలవలేదు. ఈ రోజు ఏఎన్నార్ అవార్డును అందుకున్న రోజున ఇప్పుడు అనిపిస్తోంది.. 'నేను ఇంట గెలిచాను.. రచ్చ గెలిచాను' అని. అందుకే ఈ పురస్కారం గురించి చెప్పడానికి నాగార్జున, వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా ఆనందించాను. నాకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, గిన్నిస్ బుక్‌లో స్థానం.. ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నా వాళ్లు నన్ను గుర్తించి నాకు అవార్డు ఇస్తుండటం నాకు గొప్ప విషయంగా అనిపించింది. అందుకే నాగార్జునతో ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన అవార్డు అని చెప్పా. ఇదే మాట స్టేజీ మీద చెప్పాలి అనుకున్నాను. ఇప్పుడు చెప్పాను అని చిరంజీవి తన ఆనందాన్ని తెలియజేశారు. అమ్మను ఇలా ఫ్రంట్ సీట్‌లో కూర్చోబెట్టడానికి ఓ కారణం ఉంది. ఏఎన్నార్ గారి అభిమానుల్లో సీనియర్ మోస్ట్ ఫ్యాన్ ఎవరన్నా ఉన్నారు అంటే అది అమ్మే. ఎలాంటి ఫ్యాన్ అనేది తెలియాలంటే.. కొన్నేళ్ల క్రితం జరిగిన సంఘటన గురించి చెప్పాలి. అమ్మ మొగల్తూరులో గర్భిణిగా ఉంది. నెలలు నిండి ప్రసవానికి సిద్ధమవుతోంది. ఆమె కడుపులో ఉన్న జీవి.. ఈ చిరంజీవి. ఆ సమయంలో నాన్నను అమ్మ ఓ కోరిక కోరింది. 'నాగేశ్వరరావు సినిమా 'రోజులు మారాయి' రిలీజైంది. నేను వెళ్లి చూడాలి. మళ్లీ తర్వాత అంటే కుదరదు. ప్రసవం అయితే బయటకు పంపరు' అని అంది. బస్సు వసతులు సరిగ్గా లేకపోవడంతో జట్కా బండి ఏర్పాటు చేశారు నాన్న. బండిలో వెళ్తుండగా.. బస్సుకు దారిచ్చే క్రమంలో తిరగబడింది. మొత్తంగా పొలంలో బండి సహా అమ్మ, నాన్న తిరగబడ్డారు. దీంతో తిరిగి ఇంటికి వెళ్లిపోదాం' అని నాన్న అంటే.. 'లేదు లేదు నేను సినిమాకు వెళ్లాల్సిందే' అని పంతం పట్టి సినిమా చూసింది. అంత పిచ్చి అమ్మకు సినిమాలంటే.. అందులోనూ నాగేశ్వరరావు సినిమాలు అంటే మరీ అభిమానం అని చిరు చెప్పారు. నాగేశ్వరరావు అంటే అమ్మకు ఉన్న అభిమానం.. రక్తం ద్వారా నాకు వచ్చిందేమో అనిపిస్తుంటుంది. ఆయన డ్యాన్స్‌లు అంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాల్లో పాటలు వస్తే చూస్తూ, అనుకరిస్తూ డ్యాన్స్‌లు వేసేవాణ్ని. అలాంటి ఏఎన్నార్‌గారు నా గురించి గొప్పగా మాట్లాడారు. 'నాకు ఎముకలు ఉన్నాయి, కానీ చిరంజీవికి ఎముకలు లేవని ఓసారి అన్నారు. మరో సందర్భంలో 'నేను డ్యాన్సులు వేయడానికి ఆద్యుణ్ని. ఆ డ్యాన్స్‌లకు స్పీడ్, గ్రేస్ పెంచింది చిరంజీవే. హీరోయిన్లతో చిరు డ్యాన్స్ వేస్తుంటే నేను ఆయన్నే చూస్తాను' అని ఏఎన్నార్ చెప్పారు. అంతలా నన్ను ఆయన అభిమానించేవారు' అని ఏఎన్నార్‌ని చిరంజీవి గుర్తు చేసుకున్నారు.

> నటుడిగా నేను ఎదుగుతున్న సమయంలో బయట ప్రేక్షకులు, సన్నిహితుల నుంచి ప్రశంసలు వచ్చేవి. అయితే ఇంటికి వెళ్లినప్పుడు మా నాన్న సినిమాలు చూసి పొగుడుతారేమో అని అనుకునేవాణ్ని. మా నాన్నకు నటన అంటే చాలా ఇష్టం. అలాంటి మా నాన్న నన్ను ఎందుకు పొగడరు అనిపించేది. ఓ రోజు ఇంటికి వెళ్లినప్పుడు నా కవర్ పేజీలతో కొన్ని పుస్తకాలు చూస్తున్నారు. నేను వెళ్లేసరికి తీసి పక్కన పడేశారు. 'ఫొటోలు బాగున్నాయిరా' అని ఓ మాట అంటారేమో అని అనుకున్నాను. కానీ ఆయన అలా అనలేదు. లోపలకు అమ్మ దగ్గరకు వెళ్లి.. 'ఏంటమ్మా నాన్న ఎప్పుడూ నా గురించి ఓ మాట అనరు, బాగుందని కూడా చెప్పరు' అని అడిగాను. బయట రచ్చ ఎంత గెలిచినా సరే.. ఇంట గెలవడం లేదు అనిపిస్తోంది అని అన్నాను. దానికి అమ్మ 'లేదురా నాన్న చాలా పొగుడుతారు. ఏం చేశాడు నా కొడుకు, అదరగొట్టేశాడు' అని అంటుంటారు అని చెప్పింది. మరి నా దగ్గర ఆ మాటలు అనొచ్చు కదా అని అమ్మను అంటే 'బిడ్డల్ని తల్లిదండ్రుల్ని పొగడకూడదు. అది వారికి ఆయుక్షీణం అని అమ్మ చెప్పింది అని చిరు తెలిపారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






# న్యూజిలాండ్‌తో వాంఖడే టెస్ట్

# కీలకం

ఒకప్పుడు భారత్ బలమే స్పిన్. ఇప్పుడు స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడుతోంది. శ్రీలంక టూర్‌లో వన్డే సిరీస్‌ను కోల్పోయిన రోహిత్ సేన ఇప్పుడు స్వదేశంలోనే టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. పెద్దగా అంచనాలు లేకుండానే భారత్ న్యూజిలాండ్ చేతిలో ఏకంగా 113 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్చేరాలంటే ఇకపై భారత్ వరుసగా విజయాలు సాధించాలి. దీంతో న్యూజిలాండ్ తో వాంఖడే టెస్ట్ కీలకంగా మారింది. భారత స్టార్ ఆటగాళ్ల అనుభవానికి కూడా ఈ మ్యాచ్ సవాలు విసరబోతోంది. టీమిండియా పరువు నిలబడాలంటే ఆఖరి టెస్టులో తప్పకుండా విజయం సాధించాలి. లేదంటే కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని చర్చ జోరుగా జరుగుతోంది. న్యూజిలాండ్ తో మూడో టెస్ట్‌కు ముందు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఓ రకంగా సీనియర్లకు కూడా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లే అని కామెంట్లు సైతం వినిపిస్తున్నాయి. ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌ను రద్దు చేసినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. ఎవరైనా సరే ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనాల్సిందేనని కఠినంగా గౌతమ్ గంభీర్ హెచ్చరించినట్టుగా తెలుస్తోంది. సాధారణంగా స్టార్ ప్లేయర్లకు ఆప్షనల్ ప్రాక్టీస్ నుంచి ఇందులో మినహాయింపును ఇస్తారు. ఇందులో స్టార్ బ్యాటర్స్, స్టార్ బౌల్లర్స్ పాల్గొంటారా లేదా అనేది వారి ఆసక్తి మీదే ఆధారపడి ఉండేది. అసలైన మ్యాచుకు ముందు గాయపడతారనే భయంతో ఆక్షనల్ ప్రాక్టీస్ సెషన్ ను నిర్వహిస్తూ ఉంటారు. అయితే వాంకడే టెస్ట్ కు ముందు అలాంటి ఛాన్సులు లేనట్టేనని ప్రచారం జరుగుతోంది. కోహ్లీ, రోహిత్, బుమ్రా వంటి వాళ్లకు కూడా సీరియస్ గా ప్రాక్టీస్ చేయాల్సిందేనని కథనాలు వస్తున్నాయి. పూణేలో స్టార్ ప్లేయర్లు కూడా స్పిన్ ను సమర్ధవంతంగా ఎదురుకోలేకపోయారు. విరాట్ స్పిన్ బలహీనతలు పదేపదే బయట పడుతున్నాయి. టెస్టుల్లో రోహిత్ శర్మ సైతం నిలకడగా రాణించలేకపోతున్నాడు. అందుకే బ్యాటర్స్ అందరికీ ప్రత్యేకంగా స్పిన్ బౌలింగ్ లో ప్రాక్టీస్ సెషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో గౌతమ్ గంభీర్ ఉన్నాడని టాక్ వినిపిస్తోంది. న్యూజిలాండ్, టీమిండియా మధ్య నవంబర్ 1వ తేదీన మూడు టెస్టుల ఫార్మాట్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్లో గెలిచి సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయాలని కివిస్ ఆరాటపడుతోంది. భారత్‌లో చరిత్ర సృష్టించాలని ఆరాటపడుతోంది. ఇదే సమయంలో సిరీస్‌లో న్యూజిలాండ్ ఆదిక్యాన్ని 2-1కి తగ్గించడంపైన రోహిత్‌శర్మ ఫోకస్ చేసింది. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఆతిధ్య జట్టు ఆత్మ విశ్వాసం సాధించాలని అనుకుంటుంది. మూడో మ్యాచ్కు ముందు ఈనెల 30, 31న భారత్ ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనబోతోంది. వ్యూహాలు మార్చి రోహిత్ సేన సక్సెస్ అవుతుందా. కివీస్ పైన పంజా విసురుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. శుక్రవారం నుంచి ఇండియా - న్యూజిలాండ్ జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. బుమ్రా, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా లకు విశ్రాంతి ఇవ్వాలని తెలుస్తోంది.

## ఓటమిలో సీనియర్ బౌలర్ల పాత్ర

### న్యూజిలాండ్ మాజీ పేసర్ సైమన్ డౌల్




సుదీర్ఘకాలం అనంతరం స్వదేశంలో భారత్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. న్యూజిలాండ్‌పై మొదటి రెండు టెస్టుల్లో ఓడిన టీమిండియా.. మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ ను కివీస్‌కు అప్పగించింది. సొంతగడ్డపై చెత్త ప్రదర్శన చేసిన రోహిత్ సేనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా స్పిన్ ఆడటంలో విఫలమైన బ్యాటర్ల ఆట తీరును ఎత్తిచూపుతున్నారు. కొందరు రోహిత్ శర్మ కెప్టెన్సీ పైనా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో న్యూజి లాండ్ మాజీ పేసర్ సైమన్ డౌల్ హిట్‌మ్యాన్‌కు మద్దతు పలికాడు. న్యూజిలాండ్‌పై సిరీస్ ఓటమి కి రోహిత్ శర్మను నిందించలేమని, ఓటమిలో సీనియర్ బౌలర్ల పాత్ర కూడా ఉందని సైమన్ డౌల్ అన్నాడు. 'న్యూజిలాండ్‌పై రోహిత్ శర్మ డిఫెన్సివ్ మోడ్‌లో ఆడాడని పలువురు అంటున్నారు. బౌలర్ల విషయానికి వస్తే సీనియర్ స్పిన్ బౌలర్లు జట్టులో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా సొంతంగా ఫీల్డ్ సెట్ చేసుకుంటారు. అప్పుడు రోహిత్‌ను అన్ని వేళలా మనం తప్పుపట్టలేం. ఓటమిలో బౌలర్ల పాత్ర కూడా ఉందని నేను భావిస్తున్నా' అని కివీస్ మాజీ పేసర్ చెప్పుకొచ్చాడు. 'న్యూజిలాండ్ సిరీస్ ఫలితాన్ని భారత ఆటగాళ్లు త్వరగా మరిచిపోవాలి. మూడో టెస్టులో విజయం సాధించి.. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆత్మవిశ్వాసంతో అడుగుపెట్టాలి. ఆస్ట్రేలు గడ్డపై పేసర్లు కీలక పాత్ర పోషిస్తారు. భారత్ బ్యాటర్లు ఆ పరిస్థితుల్లో బాగా ఆడతారు. కంగారో గడ్డలో సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు జట్టులో సరైన ఆటగాళ్లు ఉన్నారు' అని సైమన్ డౌల్ పేర్కొన్నాడు. కివీస్ టెస్ట్ సిరీస్ అనంతరం ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ భారత్ ఆడనుంది. నవంబర్ 22 నుంచి మొదటి టెస్ట్ ఆరంభం కానుంది.



## భారత్‌కు 32 శాతం మాత్రమే అనుకూలం

సొంతగడ్డపై టీమిండియాకు భంగపాటు తప్పలే దు మరి. పుణె వేదికగా జరిగిన రెండో టెస్టులో టీమిండియా న్యూజిలాండ్ ధాటికి తట్టుకోలేక చేతులెత్తేసింది. అది మాత్రమే కాకుండా బెంగ ళూరు టెస్టులో కూడా భారత్ పరాజయం పాలై అభాసుపాలైంది. ఇకపోతే ఇంగ్లాండ్, పాక్ మ్యాచ్ ముగిసేసరికి ఐసీసీ పాయింట్ల పట్టికను అప్డేట్ చేయడం జరిగింది. టీమిండియా విజయాల శాతం న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు.. 74 కుపైనే ఉండగా.. ఇప్పుడు 62.82 కు పడిపోవడం కొసమెరుపు. రెండో స్థానంలో ఉన్న ఆస్ట్రేలియాకు టీమిండియాకు 0.32 శాతమే తేడా ఉన్నట్టు తెలుస్తోంది. ఆడిన 13 మ్యాచ్‌ల్లో భారత్ 8 గెలిచి, 4 ఓడిపో యింది. ఒక టెస్టు మ్యాచ్ మాత్రం డ్రాగా ముగిసింది. ఆస్ట్రేలియా విషయానికొస్తే, 12 మ్యాచ్‌ల్లో 8 గెలవగా.. 3 మాత్రమే ఓడి ఒకటి డ్రా అనిపించుకుంది. మరోవైపు 55.56 విజ యశాతంతో శ్రీలంక 3వ స్థానంలో ఉండగా, న్యూజిలాండ్ 55.56 శాతంతో నాలుగో స్థానా నికి పరిమితం అయింది. సౌతాఫ్రికా విషయా నికొస్తే, 47.62 విజయ శాతంతో ఐదో స్థానాని కి ఎగబాకింది. ఇప్పుడు కివీస్‌లో వరుసగా 2 టెస్టుల్లో ఓటమితో భారత్ ఫైనల్ చేరడం కష్టం గా అనిపిస్తోంది. ఇన్ని రోజుల వరకు భారత్, ఆసీస్ దాదాపు ఫైనల్ చేరినట్లు అంచనా వేయ గా.. ఇప్పుడు మిగతా టీమ్స్ కూడా రేసులోకి రావడం ఆసక్తికరంగా మారింది. ఇందుకు.. భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ కీలకంగా మారిందని చెప్పొచ్చు. ఆస్ట్రేలి యాకు అయితే 88 శాతం ఫైనల్ చేరేందుకు అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. తర్వాత సౌతాఫ్రికాకు 53 శాతం, భారత్ కి మాత్రం ఫైనల్ చేరేందుకు 32 శాతం మాత్రమే అనుకూలం ఉందని అంటున్నారు. సొంతగడ్డపై భారత్‌తో 5 టెస్టులు, శ్రీలంకలో 2 టెస్టులు ఆడాల్సి ఉంది. దీంట్లో 4 గెలవడం ఆసీస్‌కు పెద్ద కష్టం కాకపోవచ్చు... అదే సమయంలో సౌతాఫ్రికా- దక్షిణాఫ్రికాకు మంచి ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో పాక్, సౌతాఫ్రికాను ఓడిస్తే మాత్రం భారత్‌కు అవకాశాలు మెరుగుపడతాయని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే ఆయాదేశాలపై భారత్ ఫోకస్ చేస్తున్నట్టు కనబడుతోంది. భారత్ ఇతర ఫలితాలతో సంబంధం లేకుండా కనీసం కొన్ని మ్యాచ్‌లు గెలిచి.. సౌతాఫ్రికాను, పాక్ ని ఓడిస్తే మాత్రం గెలుపు అవకాశాలు ఉండొచ్చు... లేదంటే మాత్రం భారత్ ఈ సిరీస్ పైన ఆశలు వదులుకోవడం మంచిది అని టాక్ నడుస్తోంది.

## అదే నా చిన్నప్పటి కల : నితీశ్ రెడ్డి




ఆస్ట్రేలియాపై ఆడాలనేది తన చిన్నప్పటి కల అని తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. ప్రతి క్రికెటర్‌కు దేశం తరఫున టెస్టు క్రికెట్ ఆడటం గౌరవంగా భావిస్తాడని, తనకు ఇప్పుడు అలాంటి అవకాశం రానుండటం ఆనందంగా ఉందన్నాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్‌లో ఆడానని, ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా బరిలోకి దిగాల్సి ఉంటుందని నితీశ్ చెప్పాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌కు నితీశ్ ఎంపికైన సంగతి తెలిసిందే. పేస్ ఆల్‌రౌండర్ లోటును నితీశ్‌తో బీసీసీఐ భర్తీ చేసింది. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడాడు. 'ప్రతి క్రికెటర్‌కు దేశం తరఫున టెస్టు క్రికెట్ ఆడటంను గౌరవంగా భావిస్తాడు. నాకు అలాంటి అవకాశం రానుండటం చాలా ఆనందంగా ఉంది. 2024లో నాకు ప్రతిదీ మంచే జరుగుతోంది. ఆ దేవుడికి కృతజ్ఞతలు. తప్పకుండా మంచి ఆల్‌రౌండర్‌గా రాణిస్తాననే నమ్మకం ఉంది. ఆస్ట్రేలియా జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. నాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. చిన్నప్పటి నుంచి ఆసీస్‌పై ఆడాలనే కల ఉంది. ఇప్పుడు అది నెరవేరుతుం దనుకుంటున్నా. ఇప్పుడు మ్యాచ్‌పైనే దృష్టి పెట్టా. ఐపీఎల్ ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్‌లో ఆడాను. ఇప్పుడు అతడికి వ్యతిరేకం గా ఆడాల్సి ఉంటుంది' అని నితీశ్ చెప్పాడు. ఐపీఎల్ 2024లో ఎస్ఆర్‌హెచ్ తరఫున నితీశ్ రెడ్డి సత్తాచాటాడు. 303 పరుగులు చేసి.. 3 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు సంపాదించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లే భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటివరకూ 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లాడిన నితీశ్.. 708 పరుగులు, 55 వికెట్లు తీశాడు.

**ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు:**

రోహిత్, బుమ్రా, జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్, కోహ్లీ, రాహుల్, పంత్, సర్ఫరాజ్, జూరెల్, అశ్విన్, జడేజా, సిరాజ్, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్, హర్షిత్ రాణా, నితీశ్, సుందర్.

## రాజీనామా చేసిన పాకిస్తాన్ క్రికెట్ జట్టు కోచ్




గత కొన్ని సంవత్సరాలుగా పాకిస్తాన్ క్రికెట్ జట్టు పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ఆటగాళ్లలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే దాకా వెళ్లాయి. ఈ క్రమంలో జట్టు మెగా టోర్నీలలో దారుణమైన ఆట తీరు ప్రదర్శించింది. స్వదేశంలోనూ వరుసగా టోర్నీలను పర్యాటక జట్లకు అప్పగించింది. ఈ క్రమంలో ఇటీవల ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన మొదటి టెస్టులోనూ ఓటమిపాలైంది. అంతకుముందు బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన టెస్ట్ సిరీస్ ను 0-2 తేడాతో కోల్పోయింది. ఇన్ని పరిణామాలు ఆ జట్టు భవితవ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. దీంతో పాకిస్తాన్ జట్టు కోచ్ గా కిర్ స్టెన్ ను నియమించారు. ఆరు నెలల క్రితం ఆయన కోచ్ బాధ్యతలు స్వీకరించారు. అయితే ఆయన కోచ్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జట్టును గాడిలో పెట్టడానికి చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయనప్పటికీ పాకిస్తాన్ క్రికెట్ బోర్డు, ఆటగాళ్ల వ్యవహార శైలి ఏమాత్రం మెరుగు పడలేదు. గొడవలు, భిన్నాభిప్రాయాలు సర్వ సాధారణమయ్యాయి. దీంతో అతడు తన కోచ్ పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయాడు. కిర్ స్టెన్ కోచ్ పదవి నుంచి తప్పకుండా నేపథ్యంలో వైట్ బాల్ ఫార్మాట్ బాధ్యతలను టెస్ట్ జట్టు కోచ్ గిలెస్పీ కి అప్పగించే యోచనలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఉన్నట్టు తెలుస్తోంది. గ్యారీ కిర్ స్టెన్ దక్షిణాఫ్రికా జట్టుకు చెందిన ఒకప్పటి ఆటగాడు. గిబ్స్, పొలాక్, ఎన్తిని వంటి సహచరులతో దక్షిణాఫ్రికా జట్టును తిరుగులేని స్థాయిలో నిలబెట్టాడు. 2011 లో భారత్ వన్డే ప్రపంచ కప్ గెలవడంలో కోచ్ గా కిర్ స్టెన్ కీలక పాత్ర పోషించాడు. అయితే ఈ ఏడాది మే నెలలో పాకిస్తాన్ జట్టుకు వైట్ బాల్ టీం కోచ్ గా బాధ్యతలు స్వీకరించాడు. అయితే ఆ మరుసటి నెలలో అమెరికా %-% వెస్టిండీస్ వేదికగా టి20 వరల్డ్ కప్ జరిగింది. ఆ టోర్నీలో పాకిస్తాన్ జట్టు అమెరికాపై ఓటమిపాలైంది. అత్యంత అనామకంగా గ్రూప్ దశ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో జట్టుబాగు కోసం కిర్ స్టెన్ ఎన్ని సూచనలు చేసినా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పట్టించుకోవడం మానేసింది. జట్టు ఆటగాళ్లు కూడా అదే ధోరణి కొనసాగించారు. దీంతో ఆ జట్టుతో వేగలేక కిర్ స్టెన్ పదవి నుంచి తప్పుకున్నాడు. అయితే పాకిస్తాన్ వేదికగా మరో నాలుగు నెలల్లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ నేపథ్యంలో కోచ్ కిర్ స్టెన్ తన పదవికి రాజీనామా చేయడం సంచలనంగా మారింది. "ఆ జట్టుతో నేను వేగలేను. నావల్ల కాదు. ఆటగాళ్లు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. జట్టు మేనేజ్మెంట్ కూడా అదేవిధంగా ధోరణి కొనసాగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జట్టును ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదు. అందువల్లే నా పదవికి రాజీనామా చేస్తున్నానని" కిర్ స్టెన్ తన అంతరంగికులతో వాపోయాడని అంతర్జాతీయ మీడియా తన కథనాలలో పేర్కొన్నది. ఛాంపియన్స్ ట్రోఫీ ఘనంగా నిర్వహించాలని భావించిన పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు.. కోచ్ కిర్ స్టెన్ తీసుకున్న హఠాత్ నిర్ణయం ఒక్కసారిగా ప్రకంపనలకు కారణమవుతోంది.

## స్పిన్నింగ్ ట్రాక్‌లో భారత్ కూడా ఓడిపోయింది : బాసిత్

"350-ప్లస్ ఛేజింగ్ చాలా కష్టమని నేను ఊహించాను. భారత బ్యాటింగ్ అక్కడే అర్థమైంది. మొదటి మ్యాచ్‌లో, కివీస్ పేసర్లు 17 వికెట్లు తీశారు. రెండవ టెస్టులో, స్పిన్నర్లు 19 వికెట్లు తీశాడు, పేస్, బౌన్స్ (బెంగళూరు) ఉన్న ట్రాక్‌లో భారత ఆటగాళ్లు సరిగా ఆడలేకపోయారు. స్పిన్నింగ్ ట్రాక్‌లో భారత్ కూడా ఓడిపోయింది" అని బాసిత్ తన యూట్యూబ్ ఛానెల్‌లో పేర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో తొలి రెండు టెస్టుల్లో ఓడిన తర్వాత టీమ్ ఇండియా తీవ్రమైన ట్రోలింగ్ కు గురవుతోంది. 12 సంవత్సరాల తర్వాత రోహిత్ శర్మ, అతని ఆటగాళ్లకు స్వదేశంలో కివీస్ తో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటమిపాలు చేశారంటూ ట్రోలింగ్ జరుగుతోంది. తాజాగా పాక్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ సైతం ఈ లిస్టులో చేరాడు. బ్యాటింగ్ వైఫల్యమే జట్టులో అతిపెద్ద సమస్యని.. భారత జట్టు అతి విశ్వాసంతో కనిపించిందని అందుకే అటు స్పిన్, పేస్ దేనికీ న్యాయం చేయలేకపోయారని అన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు భారత జట్టు సంసిద్ధతపై కూడా బాసిత్ అలీ ఆందోళనను వ్యక్తం చేశాడు. ముఖ్యంగా పేసర్ మహమ్మద్ షమీని పర్యటనకు ఎంపిక చేయకపోవడంపైనా అతను కామెంట్ చేశాడు. "ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లే జట్టులో మహమ్మద్ షమీ లేకపోవడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. మీరు మొత్తం భారాన్ని బుమ్రాపైనే వేశారు. అర్ష్‌దీప్ ఆటలో వైవిధ్యం చూపుతున్నందుకు జట్టులో ఉండవచ్చు. కానీ, జట్టులో షమీ లేకుండా భారత్‌కు ఫాస్ట్‌బౌలింగ్ పూర్తికాదు. ఆస్ట్రేలియాలో భారత్‌కు ఖచ్చితంగా ఫాస్ట్ బౌలింగ్ సమస్యలు ఎదురవుతాయి" అని బాసిత్ అలీ తెలిపాడు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే

## ఆమె నటనకు ఫిదా...

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.






# భారీ క్యూ ఉంది.. ఏది ఫైనల్ చేస్తారో

## చిరంజీవి ఒకే కోసం దర్శకుల ఎదురుచూపులు

చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ తుదిదశలో ఉంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావలసింది కానీ పలు కారణాలతో వెనక్కి వెళ్లింది. ఈ చిత్రం తర్వాత చిరంజీవి తదుపరి చిత్రం ఏంటనేది ఇప్పుడు చర్చ. ఈ విషయంపై చిరంజీవి కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 'విశ్వంభర' సంక్రాంతి తర్వాత విడుదల కాబట్టి చిరంజీవి కూడా నెక్ట్స్ ఏంటి అనే విషయంలో కూల్‌గా ఉన్నారు. అయితే ఆయనతో సినిమా కోసం పలు దర్శకులు, రచయితలు వాళ్ల పనులతో బిజీగా ఉన్నారు. చిరు సిగ్నల్ ఇస్తే సెట్స్ మీదకు వెళ్లడానికి కంగారుగా ఉన్నారు. రచయిత, దర్శకుడు బీవీఎస్ రవి చిరంజీవికి ఓ కథ చెప్పారు. అయితే దర్శకుడు మాత్రం ఆయన కాదు. మోహన్ రాజాతో కలిసి ఆయన వర్క్ చేస్తున్నారు. కథ దాదాపుగా సిద్ధమైంది. చిరు 'ఓకే' అంటే ప్రాజెక్ట్ సెట్ అయిపోయినట్లే. చిరంజీవి కోసం బీవీఎస్ రవి ఓ సామాజిక సందేశం నిండిన కథ రాశారట. 'ఠాగూర్' తరహా సినిమా అని, బలమైన సందేశంతో పాటు, కమర్షియల్ హంగులన్నీ ఉంటాయని తెలుస్తోంది. ఇదే విషయంపై బీవీఎస్ రవి కూడా ఓ స్టేట్‌మెంట్ ఇచ్చారు. "చిరంజీవి అంటే, పాటలు డాన్సులు గుర్తొస్తాయి. ఆ తరహా చిత్రాలు ఆయనే ఎన్నో చేశారు. అలాగే సందేశాత్మక చిత్రాలు చేశారు. వాటిని ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. ఓ పెద్ద స్టార్ బలమైన సందేశాన్ని ఇస్తే , చాలామందికి చేరువ అవుతుందని, తాను అలాంటి కథే సిద్ధం చేశానని చెప్పుకొచ్చారు బీవీఎస్ రవి. 'విశ్వంభర' తమ సినిమానే మొదలవుతుందని కూడా చెప్పారు. గతంలో కల్యాణ్ కృష్ణ కురసాల దర్శకత్వంలో ఓ సినిమా అనుకున్నారు. అది పట్టాలెక్కలేదు. అది కూడా క్యూలో ఉందా లేదా అనేది చూడాలి. హరీష్ శంకర్ కూడా ఒక సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నారు. 'విశ్వంభర' తరవాత ఏ సినిమా చేయాలన్న విషయంలో చిరంజీవి ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బీవీఎస్ రవి కథ కూడా లైన్ లో ఉందని, అయితే చిరు అంగీకారం తెలపాలని అంటున్నారు.

# అలాంటి వార్తలపై నయన మండిపాటు

## ఆ ఆలోచన కూడా రాలేదు : నయనతార

హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.

# ఖలేజా గురించి మాట్లాడితే గొడవపడేవాడిని : విజయ్ దేవరకొండ




మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో విజయ్ మాట్లాడుతూ.. తనకు సితార ఎంటర్‌టైనమెంట్స్‌తో మంచి అనుభందం ఉందని విజయ్ తెలిపాడు. పెళ్లి చూపులు మూవీ విజయం సాధించిన తర్వాత నా ఫస్ట్ చెక్ సితార ఎంటర్‌టైనమెంట్స్ నుంచి అందుకున్నాను.త్రివిక్రమ్ సర్‌ని ఫస్ట్ టైం కలవడం నా లైఫ్‌లో మర్చిపోలేని క్షణం. నా పర్సనల్ ఫేవరెట్ చిత్రాలు అతడు, ఖలేజా. ఖలేజా సినిమా అయితే ఎవడైనా నచ్చలేదు అంటే నేను వాడితో గొడవ పడే వాడిని అంటూ విజయ్ చెప్పుకొచ్చాడు. అలాంటి మనిషి నాకు చెక్ ఇచ్చి నువ్వు స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. ఎవరు సినిమాలు చూస్తూ పెరిగామో ఆ వ్యక్తి మనల్ని స్టార్ట్ అవుతారు అని చెప్పినప్పుడు చాలా ఆనందం వేసింది అంటూ విజయ్ చెప్పుకోచ్చాడు.

# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

## బడ్జెట్ తెలిస్తే షాక్

తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్-ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.



# దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్

కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్‌లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్‌లో " సిద్దులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.